ANDHRA JYOTHI Vijayawada Regd No H 548 ★★★ Telephone: 4345

122205

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	సబ్‌స్క్రయిబర్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

రంగులను తెలుసుకునే చేపలు

లండన్, నవంబర్ 29 — కొన్ని రకాల చేపలు రంగులను సరిగ్గా గుర్తుపట్టగలవని పరిశోధనలో తేలినట్టు "న్యూ సైంటిస్ట్" పత్రిక ప్రకటించింది. ఇటీవలనే మరొక పరిశోధనలో చేపలకు ఘ్రాణశక్తి కలదని తేలింది. ఒక్కొక్క చేపకు ఒక్కొక్క రంగు అంటే ఇష్టమని కూడా పరిశోధనలలో నిరూపితమైనది.

సంపుటి 7 :: సంచిక 149 | విజయవాడ, నవంబర్ 30, 1966 బుధవారం | 6 పేజీలు :: 10 పైసలు

కామరాజ్‌తో చర్చలకు బ్రహ్మానందరెడ్డి మద్రాసు పయనం

లోకసభకు పోటీ చేయవలసిందిగా తనకు కాంగ్రెసు అధ్యక్షుడు సూచించినట్టు వచ్చిన వార్తల ఖండన

రాష్ట్ర భావి నాయకత్వాన్ని నిర్ణయించవలసినది

ప్రజాప్రతినిధులేనని ముఖ్యమంత్రి స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 29—

ఆంధ్ర వ్యవహారాలను గురించి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో చర్చలు జరపడానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి మధ్యాహ్నం మద్రాసు వెళ్ళారు.

మద్రాసు వెళ్ళబోయే ముందు ముఖ్యమంత్రి పత్రికల వారితో మాట్లాడుతూ తనంతట తానే మద్రాసు వెడుతున్నానని చెప్పారు

లోకసభకు పోటీ చేయవలసిందిగా తనను శ్రీ కామరాజ్ కోరినట్టు వచ్చిన వార్తలను ఆయన ఇలా ఖండించారు: "ఎవరు ఎవరిని ఎక్కడకు వెళ్ళమని అడుగుతారు. ఎవరయినా తన ఇష్టం వచ్చినచోట వుండవచ్చు."

[illegible] శ్రీ కుందూరు [illegible] ఎన్నికలు [illegible] రాష్ట్ర రాజకీయాలకు వెళ్ళరు [illegible] సూచించలేదని ముఖ్యమంత్రి అన్నారు. తనవ్యక్తిత్వంలో రాష్ట్ర నాయకత్వాన్ని నిర్ణయించవలసింది ప్రజలు, ప్రజాప్రతినిధులేనని కూడా ఆయన అన్నారు.

ముఖ్యమంత్రితో ఆయన మిత్రుల చర్చలు

లోకసభకు పోటీ చేయవలసిందిగా శ్రీ కామరాజ్ సూచించినట్టు పత్రికలలో వచ్చిన వార్తలలో వాస్తవాన్ని తెలుసుకొనడానికి పలువురు మిత్రులు నేటి ఉదయం బ్రహ్మానందరెడ్డిని కలుసుకొన్నారు.

అ వార్తను ముఖ్యమంత్రి ఖండించి వచ్చటికి కామరాజ్‌పై నమ్మకం చేశారన్న వదంతులు తొలగిపోలేదు.

ఈ వార్తలపై ఆందోళనచెందిన ముఖ్యమంత్రివర్గం వారు ఎన్నికల తర్వాత రాష్ట్ర వ్యవహారాలలోకి శ్రీ సంజీవరెడ్డి ప్రవేశించకుండా విరోధించాలని దృఢ సంకల్పంతో వున్నట్టు తెలుస్తున్నది.

ప్రత్యర్థి వర్గాలవారు ఢిల్లీ చేరుకున్నారు

ఆంధ్ర అభ్యర్థుల నిర్ణయానికి కేంద్ర ఎలెక్షన్ కమిటి శుక్రవారం నుంచి సమావేశం కానున్నదృష్ట్యా ఆంధ్ర రాజకీయరంగం ఢిల్లీకి మారింది. ప్రత్యర్థివర్గాలకు చెందిన ప్రతినిధులు ఢిల్లీ వెడుతున్నారు.

పి. వి. సి. అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ వి. వి. రాజు, ఆర్థికమంత్రి శంకర్ చెన్నారెడ్డి ఈ వరకే ఢిల్లీ వెళ్ళారు. ముఖ్యమంత్రి రేపు ఢిల్లీ వెళ్ళవచ్చు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఢిల్లీ పయనం

నయోధ్యవర్గం నాయకుడు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు ఢిల్లీ వెళ్ళారు. ఆయన వారం రోజులపాటు ఢిల్లీలో వుంటారు.

నిరుద్యోగం వల్ల కలిగే ప్రమాదం

మానవుడు పురుషత్వాన్ని కోల్పోతాడని బ్రిటిష్ మానసిక శాస్త్రజ్ఞుని అభిప్రాయం

జెనీవా, నవంబరు 29— ఉద్యోగాన్ని కోల్పోయిన వ్యక్తి పురుషత్వ విహీనుడౌతాడని విన్న ఇక్కడొక సంతుసేవామరాయణుడైన బ్రిటిష్ మానసికశాస్త్రవేత్త పలికాడు.

[illegible] శాంత్యా సభల్ని [illegible] తమపై విరక్తిపెంచుతాడని, మరొకవని మానుకోవడానికి అవకాశం లభించినప్పటికీ అతడు దాన్ని వినియోగించుకోక జారనిడుచుకుంటూనని శ్రీ హెమ్లర్ పేర్కొన్నారు.

సాంఘిక మనస్తత్వ సమస్యలను చర్చించడానికి ఏర్పాటైన మొదటి అంతర్జాతీయ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సభకు ఎనిమిది దేశాల నుంచి వివిధులు హాజరైనారు.

ప్రణాళికకు రష్యా సాయం

చర్చలకై ప్రతినిధివర్గం ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, నవంబరు 29— చతుర్థ ప్రణాళికకు సోవియెట్ సహాయంపై తుది చర్చలు జరిపి ఒప్పందం చేసుకొనడానికి శ్రీ వ్యాచెస్లావ్ నాయకత్వాన సోవియెట్ ప్రతినిధివర్గం నేడు ఇక్కడకు వచ్చింది.

శ్రీ వ్యాచెస్లావ్ విదేశ ఆర్థిక వ్యవహారాల [illegible]

ప్రధానమంత్రి శ్రీ అశోక్ మెహతా విమానాశ్రయంలో వారికి స్వాగతమిచ్చారు.

ఇందులో మాజీ సోవియెట్ ఆర్థిక సలహాదారు, విదేశ ఆర్థిక వ్యవహారాల కమిషన్ డిప్యూటి చైర్మన్ అయిన శ్రీ వి. ఎ. జర్జేవ్, మరి ఆరుగురు నిపుణుల ఈ ప్రతినిధి వర్గంలో వున్నారు.

చతుర్థ ప్రణాళికకు సోవియెట్ సహాయం పరిమితిపై గత ఒకటిన్నర సంవత్సరాలుగా ఉభయదేశాలమధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ ప్రతినిధివర్గం వస్తున్నది.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం పొడిగింపుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 29 — ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని 1967 జనవరి ఒకటవ తేదీ నుంచి మూడు సంవత్సరాలపాటు పొడిగించడానికి ఉద్దేశించిన బిల్లును లోకసభ నేడు ఆమోదించింది.

ఈ బిల్లుకు అనుకూలంగా 90 ఓట్లు రాగా వ్యతిరేకంగా 31 ఓట్లు వచ్చాయి.

ఈ బిల్లు ఆమోదానికి నిరసనగా కొంతమంది ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

తాజావార్త

న్యూఢిల్లీ, నవంబర్ 29 — నిక్కం పరిహద్దులలోని భారత రక్షణ దళాలను రెచ్చగొట్టే విధంగా రేడియో ప్రసారాలు చేయడం ద్వారా మన అంతరంగిక వ్యవహారాలలో చైనా దుర్బుద్ధిపూర్వకంగా లోక్యం చేసుకొంటున్నట్టు ఇండియా ఆరోపించింది.

సెంట్రల్ మైనింగ్ రీసెర్చ్ స్టేషన్

సెంట్రల్ మైనింగ్ రీసెర్చ్ స్టేషన్‌వారు గనులలో ఉపయోగించడానికి కొత్త దీపపు ప్రేలుడు పద్ధతిని రూపొందించినట్టు న్యూఢిల్లీ వార్త



"తారుమారు"

లోకసభకు పోటీ చేయవలసిందిగా శ్రీ బ్రహ్మానందరెడ్డికి శ్రీ కామరాజ్ సలహానిచ్చినట్టు వార్త

లోకసభ సభ్యత్వాలకు ఆంధ్రకు చెందిన మితవాద కమ్యూనిస్టుల రాజీనామా

— ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై

న్యూఢిల్లీ, నవంబరు 29—

విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీ నెలకొల్పే సమస్యపై కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా లోకసభలోని ఆంధ్రకు చెందిన మితవాద కమ్యూనిస్టుపార్టీ సభ్యులు నల్లూరు నేడు తమ సభ్యత్వాలకు రాజీనామా చేశారు.

రాజీనామాచేసిన సభ్యులు: శ్రీమతి వీర మాచనేని విమలాదేవి, శ్రీ యల్లమందారెడ్డి, శ్రీ ఈశ్వరరెడ్డి, శ్రీ రావి నారాయణరెడ్డి.

విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపనకై ఆంధ్రలో జరిగిన ఆందోళనపై లోకసభ ప్రస్తుత సమావేశంలో చర్చ జరపడానికి తగిన వ్యవధి లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి శ్రీ జగన్నాథరావు సమాధానం చెబుతూ ఈ తీర్మానం పై చర్చకు తగిన వ్యవధి లేదని అన్నారు.

ఆ తర్వాత సభనుంచి వాకౌట్ సభ్యులలో నల్లూరు మితవాద కమ్యూనిస్టులకు అందజేయవలసిందిగా కాగితాలకు తన సహచరులకు ఇచ్చారు.

ఆ తర్వాత వారు బయటకు వచ్చి తర్వాత తాము తమ సభ్యత్వాలకు రాజీనామా చేసినట్టు పత్రికల వారికి తెలియజేశారు.

తీర్మానానికి తాను అనుమతిస్తానని, ప్రభుత్వం అనుమతితో మాత్రమే దానిని చర్చకు తీసుకోవడం సాధ్యమని స్పీకర్ అన్నారు.

ఆ తీర్మానాన్ని గురించి స్పీకర్ అడిగిన ప్రశ్నకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి శ్రీ జగన్నాథరావు సమాధానం చెబుతూ ఈ తీర్మానం పై చర్చకు తగిన వ్యవధి లేదని అన్నారు.

ఆ తర్వాత సభనుంచి వాకౌట్ సభ్యులలో నల్లూరు మితవాద కమ్యూనిస్టులకు అందజేయవలసిందిగా కాగితాలకు తన సహచరులకు ఇచ్చారు.

ఆ తర్వాత వారు బయటకు వచ్చి తర్వాత తాము తమ సభ్యత్వాలకు రాజీనామా చేసినట్టు పత్రికల వారికి తెలియజేశారు.

మిత్రదేశాలనుంచి సబ్‌మెరైన్ల కొనుగోలు

రాజ్యసభలో మంత్రి శ్రీ థామస్ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 29—

జిలాంతర్గాముల కొనుగోలు నిమిత్తం ప్రభుత్వం మన మిత్రదేశాలను అభ్యర్థించినదని, యుద్ధంలో జలాంతర్గాములను నిర్వీర్యం చేసేందుకు అవసరమైన పరికరాలను కూడా సమకూర్చుకొనడం జరిగినదని రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ ఏ. ఎమ్. థామస్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

అండమాను దీవుల తీరంలో గత సెప్టెంబరు నెలలో జలాంతర్గాముల కన్పించినట్టు ఇటీవల వార్తాపత్రికలలో వచ్చిన వార్తల వల్ల ప్రొఫెసర్ సత్యవ్రత సిద్ధాంతాలంకార్ తదితర సభ్యులు తీవ్రమైన ఆందోళనను వెలిబుచ్చారు.

నౌకా కేంద్ర కార్యాలయం నుంచి, ఇతర అధికారులనుంచి ఈ విషయమై ప్రభుత్వం అవసరమైన విచారణను జరిపించినదని, అయితే అండమాన్ దీవుల సమీపంలో జలాంతర్గాముల కన్పించినట్టు వచ్చిన వార్తల గురించి ఖచ్చితమైన సమాచారం ఏమీ అందలేదని ఆయన తెలియజేశారు.

1965 మార్చి నెలలో జలాంతర్గాములు రెండుసార్లు కన్పించినట్టు వచ్చిన వార్తలను తాము వరకు ఇతరులకే వివేచించినట్టు శ్రీ థామస్ చెప్పారు. అయితే జలాంతర్గాములు కన్పించినట్టు వార్తలు ధ్రువపడలేదని అన్నారు.

అండమాను దీవులలో మన రక్షణ పాటవాన్ని అభివృద్ధి పరచడానికి తగిన చర్యలను ప్రభుత్వం గైకొన్నదని శ్రీ థామస్ తెలియజేశారు.

రక్షణ పాటవాన్ని ఏవిధంగా పెంపొందిస్తున్నదీ వివరాలను సభలో చెప్పడం మంచిది కాదని అన్నారు.

గత సెప్టెంబరు నెలలో జలాంతర్గాముల కన్పించినమాట వాస్తవం కానప్పుడు వార్తాపత్రికలను ఆ విషయమై ఎందుకు ప్రశ్నించలేదో తెలియజేయ వలసిందిగా శ్రీ రాజ్‌నారాయణ్ ప్రశ్నించారు.

శ్రీ థామస్ ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ "ఆ విషయమై బాధ్యతమైన సమాచారం మనకు లభ్యం కాలేదని చెప్పాను. అవన్నీ జలాంతర్గాములు కన్పించనేలేదని చెప్పడం నా అభిమతం కాదు" అని అన్నారు.

హిందూ మహాసముద్రంలో అయిదు వందల బ్రిటిష్ నౌకలున్న విషయం వాస్తవమైతే, అందులో ఒక జలాంతర్గామి ఒకటి అండమాను సమీపంలో కన్పించవచ్చునా? అని శ్రీ టూపేష్‌గుప్తా ప్రశ్నించారు.

ఏదైనా ఒక దేశానికి సంబంధించిన జలాంతర్గాములు అండమాన్ దీవుల సమీపంలో తిరుగాడిన విషయానికి సంబంధించి ఎట్టి సమాచారం తమకు అందలేదని అమెరికాకు చెందిన నౌకాదళ హిందూ మహాసముద్రం జలాలలో కన్పించిన విషయమై వివరాలు తెలియజేయగల స్థితిలో ప్రస్తుతం తాను లేనట్టు శ్రీ థామస్ తెలియజేశారు.

"జనరల్ ఎన్నికలు వాయిదా పడబోవు"

లోకసభలో శ్రీ పాఠక్ విస్పష్ట ప్రకటన

ఎలెక్షన్ కమిషన్ ఇంకా తేదీలను నిర్ణయించవలసి వున్నదని న్యాయమంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 29—

జనరల్ ఎన్నికలు వాయిదా పడబోవని, కాని, ఎలెక్షన్ కమిషన్ ఇంకా తేదీలను నిర్ణయించలేదని నేడు లోకసభలో న్యాయశాఖ మంత్రి శ్రీ జి. ఎస్ పాఠక్ తెలియజేశారు

శ్రీ ఎం. ఎల్. ద్వివేది, మరి కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు శ్రీ పాఠక్ సమాధానమిస్తూ, పార్లమెంట్ వాయిదా పడేలోగా ప్రకటన చేయడానికి వీలైనంత త్వరలో తేదీలను నిర్ణయించవలసిందిగా తాను ఎలెక్షన్ కమిషన్‌ను కోరినట్టు వెల్లడించారు.

శ్రీ సుబోధ్‌హంస్‌జా అడిగిన ప్రశ్నకు జవాబుచెబుతూ, ఫిబ్రవరి 19 నుంచి 27 వ తేదీ వరకుగా, ఫిబ్రవరి 18 నుంచి 21 వ తేదీ వరకుగాని ఎన్నికలు జరగగలవని పత్రికలలో వెలువడిన వార్తలలో ఏవీ నిజం కాలేదు

(మిగతా 5 వ పేజీలో)

రేషన్‌లలో కోతవిధింపుపై డిసెంబర్ మధ్యలోగా పరిశీలన

లోకసభలో ఆహారమంత్రి ప్రకటన

అమెరికాతో త్వరలోనే కొత్త ఒప్పందాన్ని చేసికొనడం సాధ్యంకాగలదని ఆశాభావం

న్యూఢిల్లీ, నవంబరు 29—

దేశ ఆహార పరిస్థితిని, రేషన్‌లలో కోత అవసరమా లేదా అన్న సమస్యను వచ్చేనెల మధ్యవాటికి సమీక్షించగలమని నేడు లోకసభలో ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

ఆహార క్లిష్ట పరిస్థితి దృష్ట్యా రేషన్‌లను తగ్గించే తలంపు కలదా అన్న ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

ప్రభుత్వం రేషన్‌లను తగ్గించడానికి ఇంతవరకు నిర్ణయించలేదని డిసెంబరు 15వ తేదీనాటి కల్లా మొత్తం పరిస్థితిని తాము సమీక్షించ జరపగలమని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ప్రారంభంలో శ్రీమతి జానాకేశ్వరి సిన్హా, మరికొందరు సభ్యులు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ నోటీసుకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"పి. ఎల్. 480 కింద ఆహార ధాన్యాలను సరఫరా చేసికొనడానికి అమెరికా ప్రభుత్వంతో కొత్త ఒప్పందాన్ని చేసికొనడంలో ఆలస్యం జరుగుతున్నది. అందుచేత జనవరిలో ఆహార ధాన్యాల విషయంలో దాదాపు 2.4 లక్షల టన్నుల మేరకు ఏర్పడగల లోటును ఇండియా భర్తీ చేసికోవలసి వుంటుంది. అంతేకాకుండా ఫిబ్రవరి నుంచి నెలకు ఎనిమిది లక్షల టన్నుల గోధుమ కూడా కావలసి వుంటుంది. ఈ గోధుమను విదేశాల నుంచి దిగుమతి చేసికొనడానికి అవసరమైన ఏర్పాట్లు కూడా జరగాలి.

"కాని ఇంకనరకు ఎట్టి సమాధానాలు రాలేదు. జనవరిలో రాగల లోటును భర్తీ చేసికనే నిమిత్తం వ్యాపార పద్ధతిపై కొంత మేరకు గోధుమ వకాలంలో దిగుమతి ఆర్డ్యే బట్టు చూడడానికి ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేస్తున్నది.

"ప్రత్యేకమైన పరతులపై గోధుమను సమకూర్చి చేయవలసిందిగా మరి కొన్ని దేశాలను కూడా ప్రభుత్వం కోరింది.

"విదేశ మారక ద్రవ్యం పరిస్థితి చాలా క్లిష్టంగా వున్నదృష్ట్యా ప్రభుత్వం వ్యాపార పద్ధతిపై పెద్దఎత్తున గోధుమను దిగుమతిచేసికొనలేక పోతున్నది.

"అమెరికా ప్రభుత్వంతో చాలా త్వరలోనే కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకొనడం సాధ్యం కాగలదని ప్రభుత్వం ఆశిస్తున్నది.

"అమెరికా చర్యగురించి ప్రభుత్వానికి తెలియదు"

ఇండియాకు ఆహార ధాన్యాలను రవాణా చేయడాన్ని అమెరికా నిలుపుదల చేయనున్నదన్న విషయాన్ని గురించి ప్రభుత్వానికి ఎట్టి సమాచారం అందలేదని, తమకు తెలిసినంవరకు అమెరికా ప్రభుత్వం అట్టి నిర్ణయమేదీ తీసికొనలేదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

కిందటి ఆగస్టులో ఇరవై లక్షల టన్నుల గోధుమను, 250 వేల టన్నుల బియ్యాన్ని అదనంగా కేటాయించాలని అమెరికా ప్రభుత్వాన్ని ఇండియా కోరిందని, వాటిని 1966 డిసెంబర్ నాటికి పి. ఎల్ 480 కింద రవాణా చేయాలని కూడా సూచించిందని, అమెరికా ప్రభుత్వం పి. ఎల్. 480 కింద 1966 అక్టోబరులో రెండు లక్షల టన్నుల ఆహారధాన్యాలను కొనుగోలు చేసుకొనే నిమిత్తం అదనపు నిధులను కేటాయించిందని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

కిందటి సెప్టెంబర్ అందుకే 1967వ సంవత్సరానికి పి. ఎల్. 480 కింద ఆహార ధాన్యాలను దిగుమతి చేసికొనడానికి తగు ఏర్పాట్లు జరిపే విషయమై అమెరికా ప్రభుత్వానికి ఇండియా ప్రతిపాదనలు సంపర్పరని ఆయన అన్నారు.

కొత్త ఒప్పందాన్ని చేసికొనడంలో ఆలస్యానికి కారణం అమెరికా గోధుమ నిల్వలు తక్కువగా వుండడం కావచ్చునని, అమెరికా పి. ఎల్. 480 కానూనాన్ని సవరిస్తూ కొత్త బిల్లును ఆమోదించడం ఇటీవలనే పూర్తి కావడం మరొకకారణం కావచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

ప్రస్తుతం తమ గోధుమ నిల్వలు చాలా తక్కువగా వున్నందువల్ల, గోధుమ ఉత్పత్తి చేసే ఇతర దేశాలలో పంట పుష్కలంగా వుండనందువలన ఇండియా తన ఆహార ధాన్యాల కొరతను తీర్చుకొనడానికి వీలుగా

(మిగతా 5 వ పేజీలో)

కామన్వెల్త్ దేశాల అభివృద్ధి మహాసభ

వచ్చే సంవత్సరారంభంలో మలేసియాలో ఏర్పాటు

కౌలాలంపూర్, నవంబర్ 29 — కామన్వెల్త్ సభ్యదేశాలమధ్య పటిష్టమైన సహకారం, వాణిజ్య విస్తరణనుగురించి చర్చించడానికి కామన్వెల్త్ అభివృద్ధి మహాసభ వచ్చే సంవత్సరారంభంలో మలేసియాలో జరుగుతుంది.

మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్‌తో చర్చలు జరిపిన తర్వాత ఈ విషయాన్ని కామన్వెల్త్ వ్యవహార కార్యదర్శి అర్నాల్డ్ స్మిత్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

స్మిత్ మలేసియాలోని అభివృద్ధి పథకాలను పరిశీలించారు. మలేసియాలో జరిగిన అభివృద్ధి తనను ముగ్ధుడ్ని చేసినదని చెబుతూ ఈ విషయంలో మిగతా ఆసియన్ దేశాలు మలేసియాను ఆదర్శంగా తీసుకొనగలవన్న ఆశాభావాన్ని స్మిత్ వ్యక్తంచేశారు.

వచ్చే సంవత్సరారంభంలో జరగనున్న సమావేశం దేశాభివృద్ధికి మలేసియా అమలపరించిన పద్ధతులను పరిశీలించడానికి తోడ్పడగలదని ఆయన అన్నారు.

టుంకు అబ్దుల్ రహ్మాన్‌తో జరిపిన చర్చలలో రొడీషియా సమస్య కూడా ప్రస్తావనకు వచ్చింది.

అర్నాల్డ్ స్మిత్ నేడు సింగపూర్ వెడుతున్నారు.

1966 నవంబర్ 30 బుధవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
కార్తీక బహుళ విదియ
విదియ: ఉ॥ 7.32 అశ్విని: రా॥ 5.54
వర్జ్యం: రా॥ 2.13 నుంచి 3.49 వరకు

1966 డిసెంబర్ 1 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సర
కార్తీక బహుళ తదియ
తదియ: ఉ॥ 7.02 చ॥ త: రా॥ 8.10
నక్షత్రం: రా॥ 5.34
వర్జ్యం: రా॥ 5.41 నుంచి 7.15 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ప్లానింగ్ కమిషన్ వైఖరి

దేశంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పట్ల శ్రద్ధ వహించడం చతుర్థ ప్రణాళికలో మనం పెట్టుకున్న లక్ష్యాలలో ఒకటని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ బార్వే హైదరాబాదులో చెప్పారు. అయితే, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల విషయంలో వెనుకబడిన రాష్ట్రం కాదా? దాని అభివృద్ధిపట్ల ప్లానింగ్ కమిషన్ చూపవలసినంత శ్రద్ధ చూపుతున్నదా?

పూర్తిగా అభివృద్ధిచెందిన రాష్ట్రం ఏదీ లేదని, కొన్ని రాష్ట్రాలలో కొన్ని ప్రాంతాలు మాత్రమే అభివృద్ధి చెందాయని కూడా శ్రీ బార్వే అన్నారు. ఇది నిజంకాదని ఎవరూ అనరు. పూర్తిగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలే వుంటే దేశపరిస్థితి ఇప్పుడున్న విధంగా వుండదు. ఇ కా మెరుగుగా వుండేది. అప్పుడు మిగతా రాష్ట్రాలు కోరకుండానే వాటిపట్ల ప్లానింగ్ కమిషన్ శ్రద్ధ వహించేది.

పరిస్థితి అలా లేదు. దేశంలో కొన్ని రాష్ట్రాలు త్వరితంగా అభివృద్ధి చెందుతున్నాయి; మిగిలినవి వెనుకబడిపోతున్నాయి. వాటి అభివృద్ధిపట్ల కేంద్ర ప్రభుత్వం, ప్లానింగ్ కమిషన్ ఎక్కువ శ్రద్ధవహిస్తున్నాయి; వాటి పరిశ్రమాభివృద్ధికి కావలసిన సౌకర్యాలను సమకూర్చిపెడుతున్నాయి. మిగిలిన వాటిపై అవి అంతగా శ్రద్ధ వహించడం లేదు. అభివృద్ధిలో తారతమ్యాలను అటుంచి, దృక్పథంలో వ్యత్యాసాలు కూడా వుండడం వల్లనే ఆంధ్రప్రదేశ్ వంటి వెనుకబడిన రాష్ట్రాలకు నిస్పృహ, నిరాశ, ఆందోళన కలుగుతున్నాయి. దృక్పథంలో ఈ విభజనను చూపరాదనే అవి కోరుతున్నాయి.

పరిశ్రమాపరంగా చూస్తే, పంజాబ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, మద్రాసు మొదలైనవి అభివృద్ధి చెందినవిగా లెక్కకు వస్తాయి. వాటిలో కూడా శ్రీ బార్వే చెప్పినట్లు అన్ని ప్రాంతాలు సమంగా అభివృద్ధి చెంది వుండకపోవచ్చు. మొత్తంమీద చూస్తే ఆ రాష్ట్రాలు మిగతావాటికంటె ముందున్నాయి. మిగతా రాష్ట్రాలలో కొన్ని వేర్వేరు అభివృద్ధి దశలలో వున్నాయి. మరి కొన్ని బాత్తిగా ఎదుగు బొదుగు లేకుండా వున్నాయి విస్తీర్ణం, జనాభాలదృష్ట్యా పెద్ద రాష్ట్రాలలో ఒకటైన ఆంధ్రప్రదేశ్ స్థానం ఈ చివరిరకం రాష్ట్రాలలోనే.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికి కేంద్రం శ్రద్ధవహించి పెట్టుబడులు పెట్టాలని ఆంధ్రులు కోరుతున్నది ఇందుకే. అయితవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు విశాఖపట్టణం అర్హత కలిగిందనేమాట అటుంచి, ఈ భారీ కర్మాగారంవల్ల రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం ఏర్పడడం, దాని ననుసరించి ఎన్నో చిన్న పరిశ్రమలకు అవకాశం కలగడం జరుగుతుందనే ఆశాభావం చేత కూడా ఆంధ్రులు ఈ విషయమై పట్టుపడుతున్నారు. న్యాయమైన ఈ కోర్కెను కేంద్రం ఎందుకు తిరస్కరిస్తున్నదో ఇప్పటికీ అంతుపట్టని రహస్యం.

ఉక్కు కర్మాగారం విషయం రెండు మూడు రాష్ట్రాల మధ్య వివాదాస్పదంగా తయారైనదని ఒక కారణం కనిపించవచ్చునైనా కనిపిస్తున్నది. కాని, విశాఖపట్నంవద్ద నిర్మించదలచిన జింక్ శుద్ధి కర్మాగారం స్థాపనకు ఆ కారణం కూడా కనిపించడంలేదు. ఆర్థికమైన స్తోమతలేక దీన్ని విరమించవలసి వచ్చిందని శ్రీ బార్వే చెప్పారు. ఆ కర్మాగారానికి ముడిజింక్ దిగుమతి చేసుకోవాలని, అది వ్యయంతో కూడుకొనదని మరొక కారణం కూడా ఆయన సూచించారు. ఏ పరిశ్రమలు అవసరమో, ఏవి స్థాపించడం సాధ్యమో, వేటికి ఏ మేరకు వనరులు లభించగలవో ఆనుపానులన్నీ ఆలోచించి ప్రతిపాదనలు చెయ్యడం ప్లానింగ్ కమిషన్ ప్రధాన విధి. జింక్ శుద్ధి కర్మాగారం విషయంలో ఇవేవీ ఆలోచించకుండానే ప్రతిపాదన జరిగిందనుకోవాలా?

శ్రీ శంకరాచార్య విడుదల

పూరీ పీఠాధిపతి శ్రీ శంకరాచార్యను అరెస్టు చేయవలసిరావడం ఎంత బాధాకరమైన నిర్ణయమో, ఆయనను విడుదలచేయడం అంత హర్షించదగు విషయం. ఆయనను ఢిల్లీలోనే వుంచితే ఎట్టి విషమపరిణామాలు సిద్ధించేవో చెప్పలేము. ఎందుకైనా మంచిదని ముందు జాగ్రత్తకోసం ఆయనను ఢిల్లీ నుంచి పురుచ్చేరి తీసుకువెళ్లారు. ఇప్పుడు కొన్నాళ్ళ క్రిందటి ఉద్రేకాల ఉధృతం తగ్గినట్టు కనిపిస్తున్నది. అందుచేత ఆయనను మరి నిర్బంధంలో వుంచవలసిన అవసరంలేదని భావించడంవల్ల కాబోలు, ప్రభుత్వం ఆయనను పురుచ్చేరి నుంచి పూరీ తీసుకువెళ్ళి విడుదల చేసింది.

ప్రభుత్వం నిర్బంధంలో వుంచినప్పటికీ శ్రీ శంకరాచార్య తన నిరాహారదీక్షను కొనసాగించారు. విడుదలచేసిన తర్వాత కూడా కొనసాగిస్తున్నారు. దీక్ష ప్రారంభించినప్పుడే, దాన్ని నిరవధికంగా సాగించడం ఆయన సంకల్పం కాదని, పన్నెండు రోజుల తర్వాత విరమించవచ్చునని ఒక వార్త వచ్చింది. అయితే, విడుదలఅనంతరం ఆయన ఒక ప్రకటన చేస్తూ, గోవధను నిషేధిస్తూ ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించేవరకు దీక్షను కొనసాగించగలమని చెప్పారు.

గోవధ నిషేధం సమస్య కొందరి మత విశ్వాసాలతోను, మరికొందరి ఆహారపు అలవాట్లతోను ముడివడివున్నది. దానిపై ఖచ్చితమైన నిర్ణయానికి రావడం ఏ ప్రభుత్వానికి తేలికైన విషయంకాదు. ఆ విధమైన నిర్ణయానికి వచ్చేటట్టు ఒత్తిడి చేయడంగాని, దానికోసం దౌర్జన్యపూరితంగా ప్రదర్శనలు చేయడంగాని సమంజసంకాదు. నిరాహారదీక్షను పూనుకొనడమైనా సమర్థించదగింది కాదు. ఈ విషయమై ఉద్రేకాలను పెంచడం, ముఖ్యంగా మత సంబంధమైన ఆవేశాలను ప్రోత్సహించడం ఏ మాత్రం హర్షించదగింది కాదు. ఒక మతానికి పీఠాధిపతియైనవారు చేయదగినపని అసలేకాదు. అందుచేత శ్రీ శంకరాచార్య తమ నిరాహారదీక్షను ఇంతటితో విరమించడం ఎంతైనా శ్రేయస్కరం.

నిరుద్యోగ ఫలితం

ఉద్యోగం పురుషలక్షణమని లోకోక్తి. స్త్రీకి ఏవిధమైన స్వాతంత్ర్యంలేని కాలంలో ఈ లోకోక్తి పుట్టింది. కుటుంబానికి యజమాని పురుషుడేనని, అందుచేత దాన్ని పోషించే భారం కూడా అతడే వహించాలని పూర్వులు శాసించారు. ఎక్కడో అక్కడ రెక్కలముక్కలుకుని, ధనం సంపాదించి అతడు కుటుంబాన్ని పోషించాలి. ఇప్పుడు రోజులు మారి ఉద్యోగం స్త్రీ ధర్మంగా కూడామారుతున్నది.

అయితే, ఉద్యోగం పురుషలక్షణమన్నది శరీరశాస్త్ర దృష్టితో చూసినా నిజమేనని ఒక బ్రిటిష్ శాస్త్రవేత్త చెబుతున్నాడు. నిరుద్యోగంవల్ల పురుషుడు లైంగికంగా కూడా అసమర్థుడవుతాడట. అతని దాంపత్య జీవితం భగ్నమై, అన్ని విషయాలమీద నిర్లిప్తత, సోమరితనం కూడా ఎక్కువ అవుతాయట.

ఈ చివరి విషయం సాధారణంగా అనుభవంలోకి వచ్చేదే. నిర్వ్యాపారత శాపురుష లక్షణమని నీతిచంద్రికా కారుని సూక్తి. సోమరితనం తప్పకుండా పెరుగుతుంది. కుటుంబ పోషణభారం వహించకుండాపోతే స్త్రీకి కూడా అతనిపై ఏవగింపు కలుగుతుంది. సంసారం విచ్ఛిన్నమైనా కావచ్చు.

కాని, లైంగికమైన సమర్థత నిరుద్యోగం వల్ల నశిస్తుందనడానికి శాస్త్రీయ ఆధారాలున్నాయో లేవో గాని, లౌకికంగా మాటకు లేవు. నిరుద్యోగం ప్రబలంగావున్న ఆసియా, లాటిన్ అమెరికాలవంటి చోట్లనే జనసంఖ్య అమితంగా పెరిగిపోతున్నది. బహుశా నిరుద్యోగంవల్లనే పెరిగిపోతున్నదేమో కూడా.

చైనాలో పత్రికా విలేకరుల కడగండ్లు

చైనాకు సంబంధించిన వార్తలను సేకరించడం ఎంత ప్రయాసతో కూడిన వ్యవహారం. ఆ బాధ్యత ఎంతో గురుతరమైనదే కూడా. అక్కడి పరిస్థితులను, వరిణామాలను తెలుసుకోడం ఎంతో కష్టమైన విషయమని చైనాలో వుండివచ్చిన వారందరికీ తెలుసు. చైనాలో వుండే విలేకరి ముఖ్యంగా మూడు ఇబ్బందులను ఎదుర్కోవలసి వుంది. ఇతరులకి అక్కడివారు అకపోవడం ఒకటి. అక్కడ అధికారంలో వున్న వారిని స్వేచ్ఛగా కలుసుకుని విషయాలు తెలుసుకోడానికి అవకాశం లేకపోవడం రెండవది. చైనా ప్రజల జీవన వ్యవస్థతో అతనికి ఎక్కడా సంబంధం వుండకపోవడం మూడవది చైనాలోని విదేశ విలేకరుల పరిస్థితి, కళ్ళకు గంతలు కట్టుకుని చీకటి గదిలోని పిల్లపిల్లిని తడిమి పట్టుకోవడం లాంటిది.

ఒక పరిశీలకుడు చెప్పినట్టు, చైనాను గురించిన వార్తలు సంపాదించడం, చైనాను బట్టబయలు చేయడం లాంటిది. చైనాలో అధికారస్థాయిలో ప్రచారం పువ్వెత్తున సాగుతూవుంటుంది. దానిచుట్టూ దట్టమైన మంచుతెర అవరించుకొని వుంటుంది. ఆ మంచు తెరను తొలగిస్తే తప్ప, అసలువిషయం బోధపడదు. ఇతర దేశాల ప్రజలకు చైనాను గురించి సరిగా తెలియదు.

సామూహిక వార్తా ప్రసారక యంత్రాంగం ప్రభుత్వం చేతులలో వున్నప్పుడు, నిజమయిన వార్తలు లభించవు. ఆ వార్తల ప్రచారపు దోరణిలో వుంటాయి. ప్రబోధాత్మకంగాను వుంటాయి. అంటే ఆ రెండు లక్షణాలు అందులో మిళితమై వుంటాయి. అయితే, వార్తలు వెనుకవున్న యథార్థాన్ని రాబట్టడం అవలభనంకాదు. కష్టసాధ్యం మాత్రం కావచ్చు. ఎంతో మెలకువతో, జాగ్రతతో, మనకు నిజమదే నిజమయినదీ గ్రహించగలిగితే చైనాలోని పరిణామాలను తెలుసుకోవచ్చు చైనా ప్రభుత్వ విధానాలను, దర్శనను, బయట ప్రపంచానికి తేటతెల్లంగా తెలియజెప్పాలంటే ప్రత్యక్ష పరిశీలన అవసరం.

చైనా తలుపు సమాచార పత్రాల ఆధారంగా బయట నుంచి వ్యాఖ్యానాలు చెప్పేవారికంటే చైనాలో వుంటూ వార్తలు సేకరించే వారికి అవకాశాలు ఎక్కువ వున్నాయి.

1958 లో ఫార్మోజా విషయంలో నిజమ పరిస్థితి యేర్పడినప్పుడు, చైనాకు, అమెరికాకు యుద్ధం అనివార్యమని బయట ప్రపంచం అనుకుంటూ వుండేది. ఆ సమయంలో చైనాలోవున్న నేను అక్కడి పరిస్థితిని గురించి తెలుసుకున్న విషయాలు వేరుగా వున్నాయి. అప్పుడు చైనాలో యుద్ధ సన్నాహాలు ఏమీ జరగలేదు.

మరొక ఉదాహరణనే తీసుకుందాము. "శత పుష్పోద్యమం" అనే పేరిట చెలామణి అయిన గలిగుమారపు ప్రారంభోత్సవాన్ని తిలకించి. అక్కడి ఉపన్యాసాలన్నిటిని ఆలకించి, అతర్వాత గోడమీద అతికించిన కొన్నివేల ప్రచార పత్రాలను చదివాక, [illegible] గురించి అతనికి అంతా అంతాలు, ఎక్కడో కొన్నివేలమైళ్ళ దూరానవుంది అచ్చులో చూసిన వాక్యాలనుబట్టి తెలుసుకోవడానికి ఎంతో వ్యత్యాసం ఉంటుంది.

సమాచార సాధనాలపై నిఘా

చైనాలో వుంటూ, అక్కడిపరిస్థితిగతులను గురించిన వార్తలను సంపాదించడంలో ఎంతో గడ్డు సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందనడంలో సందేహమేమీ లేదు. ఒకానొకవిలేకరుడు చెప్పినట్టు. మీకు సమాచారం ఏదైనా కావలసి వస్తుం దనుకోండి. అందుకు సంబంధించిన శాఖ ఉపప్రధానాధికారి వద్దకు మీరు వెళ్ళవలసి వుంటుంది. అదికాకపోతే మీకు ఏదో ఒక ప్రకటన పనకలదు ఇచ్చి పంపి వేయవచ్చు. పైగా ఆ ప్రకటన, ఎటుతిరిగి "పీపుల్స్ డెయిలీ" పత్రికలో రానే వస్తుందికూడాను.

చైనాలో, మిగతా ఎవరికీ తెలియని విషయాలను వ్యయంగా తెలుసుకొని వెల్లడించడమన్న ప్రశ్నే లేదు. అక్కడ లభించే సమాచారం ఏదైనా, ప్రభుత్వంద్వారా విడుదల అయినదే. అది ప్రతివారికి లభ్యమవుతుంది కూడా. ఇలాంటి పరిస్థితులలో, సమాచారం ఏదైనా తెలుసుకనేందుకు, లిఖిత రూపంలో, లభ్యమయ్యేది అతి ముఖ్యమైనదిగా పరిగణించవలసి ఉంటుంది. ప్రభుత్వ వార్తా పత్రికలలోను, పంచికలలోను వెలువడే వార్తలే అత్యంత ప్రధానమైనవిగా వుంటాయి. చైనాను గురించి వంగతి సందర్భాలు తెలుసుకోగోరే వారెవరయినా ఈ పత్రికలను, పంచికలను శ్రద్ధగా చదవాలి. వాటిలో కానవచ్చే వాక్యాల కనుగుణార్థాన్ని గ్రహించగలిగి ఉండాలి. పీకింగ్ పాలకుల ఆడంబరమైన పదాలతో, సూక్ష్మాలను అవకాశం వుందన్నమాట. ఎంత కాలం చైనాలో ఉన్నా పరాయివాడుగా ఉండిపోవలసిందే.

అయితే ఒకటి. కొంతకాలంపాటు చైనాలో గడిపిన విదేశీయుడెవడైనా పైకికనిపించే ఈ కటం కాలను, వ్యక్తమయ్యే అవరోధాలను అధిగమించి చైనా వారెవరో కొందరితో సన్నిహిత స్నేహాన్ని పెంపొందించుకొని, వంగతివందర్భాలను అవగతికలు లేకుండా స్వేచ్ఛగా చర్చించుకొని, చైనాలో పరిణామాలను గురించి చక్కగా అవగాహన చేసుకోవచ్చు. విషంగా చైనాలో కొన్నేళ్ళపాటు గడిపిన విదేశీయు లెవ్వరు కూడా ఇలా చేయకుండా లేరనే చెప్పవచ్చు. ఈ సందర్భంలో మరో విశిష్టమైన విశ్వాసాలను గురించి ఇబ్బంది పడేవి చెప్పుకోవ్యాలయాల ప్రతిపాదులే.

చైనా భాష తెలియని లోపం

చైనాను గురించి బయట ప్రపంచానికి పరిచయ వార్తలు అందజేయగలగాలన్నా, చైనాలో స్థితిగతులను జాగ్రత్తగా పరిశీలించి విమర్శనా పూర్వకంగా పరిస్థితిని గ్రహించగలగాలన్నా, చైనా తీసుకున్నలను గురించి బాగా తెలిసి వుండాలి. చైనా భాష తెలియడం ఇందుకు చాలా అవసరం.

ఈ భావంతో కొంతమంది పరిశీలించడంలేదు. పరాయివారు వార్తలు అందజేయలన్నా, పరిస్థితి పరిగా విమర్శించగలగాలన్నా భాష తెలియడం అవసరం కాదని వారు భావిస్తున్నారు. అయితే, భాష తెలిసిన వారికీ, తెలియని వారికీ వ్యత్యాస మేమిటో, చైనాలో ఇటీవల సాంస్కృతిక విప్లవం అన్న తుపాను చేలరేగినప్పుడు స్పష్టమైంది. చైనా భాష బాగా తెలిసిన జపాన్ పత్రికా విలేకరులే ఆ సందర్భంలో తరచుగా వార్తలు అందజేయగలిగారు.

నాకు కలిగిన అనుభవంలో ఒక దాన్ని ఈ సందర్భంలో వివరిస్తాను. విదేశీ స్నేహితులు కొంతమందితో కలిసి నేను "కమ్యూన్" ఒకదాన్ని చూడడానికి వెళ్ళాను. కర్షకులు రోజుకు ఎనిమిది గంటలు మాత్రమే పని చేస్తారని అధికారులు మాకు చెప్పారు. అయినప్పటికీ, నేను ప్రక్కగా వెళ్ళి ఒక రైతును అతడు రోజుకు ఎన్ని గంటలు పని చేస్తారని చైనా భాషలో ప్రశ్నించాను. "నాకు బాగా తెలియకు" అని అతడు చెప్పేసి చక్కగా సమాధానం చెప్పాడు.

వారు రోజుకు ఎనిమిది గంటలు పైగా పని చేస్తున్నారని ఈ సంభాషణ తర్వాత నాకు రూఢి అయింది. పనుపట్టి పాఠకాలు నొక్కడాన్ని కూడా నాకు చూపించారు. అక్కడ రకరకాలైన పంటకాలు తయారవుతుండడం మేము చూశాము. అయితే, ఆహారం వారికి తగినంతగా లేదని అది సమృద్ధి అయిన ఆహారం కాదని పరోక్షంగా కర్షకుని వర్ణించినప్పుడు మాకు తెలిసింది. భాష తెలియడం ఎంత అవసరమో విశదీకరించడానికే నేను ఈ సంభాషణలను వివరిస్తున్నాను.

చైనా పరిస్థితిగతులను కడు జాగ్రతగా పరిశీలించగలగాలన్నా, వాటిని విమర్శించగలగాలన్నా చైనా చరిత్ర తెలియడం, చైనా భాషలో వ్రాయబడిన పత్రికలను చదవగలగడం చాలా అవసరం. చైనా గురించి విదేశీయులు, పత్రికా విలేకరులు ఇంటి దగ్గరే తగు శిక్షణ పొంది చైనా భాషలో వ్రాయబడిన పత్రికలను వివరించగలిగిన సమర్థత కలిగి వుండాలి.

డాక్టర్
విద్యావతీ షేఖత్

ప్రాయంగా చెప్పి విడిచే అంశాలను, అందరికీ అర్థమయ్యే మామూలు భాషలో చెప్పానన్నమాట.

అందుకే, చైనాను గురించి వార్తలేమైనా తెలియజరచదలచుకుంటే, అందుకు చైనాలోనే వుండడంకంటే, ఆదేశానికి వెలుపలే ఎక్కువకాలం వుండి చక్కగా ఆ పని చేయవచ్చునని అన్పిస్తున్నది. అంటు టాను. అయితే, స్థానికంగా వుండి జరుగుతున్న సంగతి సందర్భాలను చూచి వివి తెలుసుకోవడం వేరు; అదేమీ లేకుండా కేవలం అచ్చులో వచ్చిన అంశాలనుబట్టి తెలుసుకోవడం వేరు. ఇటు అచ్చులయిన వాటిని చదవడం శోపాటు, ప్రత్యక్షంగా సంఘటనలను చూచి, వివగగలిగితే చైనాను గురించి మరింత గాఢంగా అవగాహన చేసుకోడానికి వీలవుతుంది.

విలేకరుల ఒంటరితనం

విదేశీ పరిశీలకులుగాని, విలేకరులుగాని చైనాలో ఎదుర్కొనే ఇబ్బందులలోకల్లా ప్రధానంగా చెప్పుకోవలసింది "ఒంటరి తనం". పీకింగ్‌లో ప్రభుత్వానుమతి లేకుండా, విహారంకంగా, విదేశీయు డెవరు చైనా వారెవరిని కలుసుకోవడాన్ని అక్కడి పాలకులు సహించరు. తనకు తోచిన వారితో మైత్రి నెరపడానికి వీలులేదు; తనకు పరిచయం అయిన వారితో, చైనా వ్యవహారాలమీద సంభాషణ జరపడానికి వీలులేదు. అలాగని వరిణామాలను గురించి తెలుసుకోగోరి వివరాలు అడిగితే అంతాలు, ఎక్కడో కొన్నివేలమైళ్ళ దూరానవుంది అచ్చులో చూసిన వాక్యాలనుబట్టి తెలుసుకోవడానికి ఎంతో వ్యత్యాసం ఉంటుంది.

అతడు ఏదైనా అంశాన్ని ప్రస్తావించాడే అనుకోండి. "పీపుల్స్ డెయిలీ" పత్రిక సంపాదకీయంలో చదివినదే పొమ్మంటారు. అధికారులు ఆమోదించిన వ్యక్తులనే విదేశీయు లెవరైనా కలుసుకోవాలి, అంటే తనకు తాను సంగతి సందర్భాలను పరిశీలించి అందనా వేసుకోవడానికి వీలవుతుంది.

అయితే, చైనాను గురించి వార్తలేమైనా తెలియజరచదలచుకుంటే, అందుకు చైనాలోనే వుండడంకంటే, ఆదేశానికి వెలుపలే ఎక్కువకాలం వుండి చక్కగా ఆ పని చేయవచ్చునని అన్పిస్తున్నది. అంటు టాను. అయితే, స్థానికంగా వుండి జరుగుతున్న సంగతి సందర్భాలను చూచి వివి తెలుసుకోవడం వేరు; అదేమీ లేకుండా కేవలం అచ్చులో వచ్చిన అంశాలనుబట్టి తెలుసుకోవడం వేరు. ఇటు అచ్చులయిన వాటిని చదవడం శోపాటు, ప్రత్యక్షంగా సంఘటనలను చూచి, వివగగలిగితే చైనాను గురించి మరింత గాఢంగా అవగాహన చేసుకోడానికి వీలవుతుంది.

విలేకరుల ఒంటరితనం

విదేశీ పరిశీలకులుగాని, విలేకరులుగాని చైనాలో ఎదుర్కొనే ఇబ్బందులలోకల్లా ప్రధానంగా చెప్పుకోవలసింది "ఒంటరి తనం". పీకింగ్‌లో ప్రభుత్వానుమతి లేకుండా, విహారంకంగా, విదేశీయు డెవరు చైనా వారెవరిని కలుసుకోవడాన్ని అక్కడి పాలకులు సహించరు. తనకు తోచిన వారితో మైత్రి నెరపడానికి వీలులేదు; తనకు పరిచయం అయిన వారితో, చైనా వ్యవహారాలమీద సంభాషణ జరపడానికి వీలులేదు. అలాగని వరిణామాలను గురించి తెలుసుకోగోరి వివరాలు అడిగితే అంతాలు, ఎక్కడో కొన్నివేలమైళ్ళ దూరానవుంది అచ్చులో చూసిన వాక్యాలనుబట్టి తెలుసుకోవడానికి ఎంతో వ్యత్యాసం ఉంటుంది.

సమాచార సాధనాలపై నిఘా

చైనాలో వుంటూ, అక్కడిపరిస్థితిగతులను గురించిన వార్తలను సంపాదించడంలో ఎంతో గడ్డు సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందనడంలో సందేహమేమీ లేదు. ఒకానొకవిలేకరుడు చెప్పినట్టు. మీకు సమాచారం ఏదైనా కావలసి వస్తుం దనుకోండి. అందుకు సంబంధించిన శాఖ ఉపప్రధానాధికారి వద్దకు మీరు వెళ్ళవలసి వుంటుంది. అదికాకపోతే మీకు ఏదో ఒక ప్రకటన పనకలదు ఇచ్చి పంపి వేయవచ్చు. పైగా ఆ ప్రకటన, ఎటుతిరిగి "పీపుల్స్ డెయిలీ" పత్రికలో రానే వస్తుందికూడాను.

చైనాలో, మిగతా ఎవరికీ తెలియని విషయాలను వ్యయంగా తెలుసుకొని వెల్లడించడమన్న ప్రశ్నే లేదు. అక్కడ లభించే సమాచారం ఏదైనా, ప్రభుత్వంద్వారా విడుదల అయినదే. అది ప్రతివారికి లభ్యమవుతుంది కూడా. ఇలాంటి పరిస్థితులలో, సమాచారం ఏదైనా తెలుసుకనేందుకు, లిఖిత రూపంలో, లభ్యమయ్యేది అతి ముఖ్యమైనదిగా పరిగణించవలసి ఉంటుంది. ప్రభుత్వ వార్తా పత్రికలలోను, పంచికలలోను వెలువడే వార్తలే అత్యంత ప్రధానమైనవిగా వుంటాయి. చైనాను గురించి వంగతి సందర్భాలు తెలుసుకోగోరే వారెవరయినా ఈ పత్రికలను, పంచికలను శ్రద్ధగా చదవాలి. వాటిలో కానవచ్చే వాక్యాల కనుగుణార్థాన్ని గ్రహించగలిగి ఉండాలి. పీకింగ్ పాలకుల ఆడంబరమైన పదాలతో, సూక్ష్మాలను అవకాశం వుందన్నమాట. ఎంత కాలం చైనాలో ఉన్నా పరాయివాడుగా ఉండిపోవలసిందే.

అయితే ఒకటి. కొంతకాలంపాటు చైనాలో గడిపిన విదేశీయుడెవడైనా పైకికనిపించే ఈ కటం కాలను, వ్యక్తమయ్యే అవరోధాలను అధిగమించి చైనా వారెవరో కొందరితో సన్నిహిత స్నేహాన్ని పెంపొందించుకొని, వంగతివందర్భాలను అవగతికలు లేకుండా స్వేచ్ఛగా చర్చించుకొని, చైనాలో పరిణామాలను గురించి చక్కగా అవగాహన చేసుకోవచ్చు. విషంగా చైనాలో కొన్నేళ్ళపాటు గడిపిన విదేశీయు లెవ్వరు కూడా ఇలా చేయకుండా లేరనే చెప్పవచ్చు. ఈ సందర్భంలో మరో విశిష్టమైన విశ్వాసాలను గురించి ఇబ్బంది పడేవి చెప్పుకోవ్యాలయాల ప్రతిపాదులే.

చైనా భాష తెలియని లోపం

చైనాను గురించి బయట ప్రపంచానికి పరిచయ వార్తలు అందజేయగలగాలన్నా, చైనాలో స్థితిగతులను జాగ్రతగా పరిశీలించి విమర్శనా పూర్వకంగా పరిస్థితిని గ్రహించగలగాలన్నా, చైనా తీసుకున్నలను గురించి బాగా తెలిసి వుండాలి. చైనా భాష తెలియడం ఇందుకు చాలా అవసరం.

ఈ భావంతో కొంతమంది పరిశీలించడంలేదు. పరాయివారు వార్తలు అందజేయలన్నా, పరిస్థితి పరిగా విమర్శించగలగాలన్నా భాష తెలియడం అవసరం కాదని వారు భావిస్తున్నారు. అయితే, భాష తెలిసిన వారికీ, తెలియని వారికీ వ్యత్యాస మేమిటో, చైనాలో ఇటీవల సాంస్కృతిక విప్లవం అన్న తుపాను చేలరేగినప్పుడు స్పష్టమైంది. చైనా భాష బాగా తెలిసిన జపాన్ పత్రికా విలేకరులే ఆ సందర్భంలో తరచుగా వార్తలు అందజేయగలిగారు.

నాకు కలిగిన అనుభవంలో ఒక దాన్ని ఈ సందర్భంలో వివరిస్తాను. విదేశీ స్నేహితులు కొంతమందితో కలిసి నేను "కమ్యూన్" ఒకదాన్ని చూడడానికి వెళ్ళాను. కర్షకులు రోజుకు ఎనిమిది గంటలు మాత్రమే పని చేస్తారని అధికారులు మాకు చెప్పారు. అయినప్పటికీ, నేను ప్రక్కగా వెళ్ళి ఒక రైతును అతడు రోజుకు ఎన్ని గంటలు పని చేస్తారని చైనా భాషలో ప్రశ్నించాను. "నాకు బాగా తెలియకు" అని అతడు చెప్పేసి చక్కగా సమాధానం చెప్పాడు.

వారు రోజుకు ఎనిమిది గంటలు పైగా పని చేస్తున్నారని ఈ సంభాషణ తర్వాత నాకు రూఢి అయింది. పనుపట్టి పాఠకాలు నొక్కడాన్ని కూడా నాకు చూపించారు. అక్కడ రకరకాలైన పంటకాలు తయారవుతుండడం మేము చూశాము. అయితే, ఆహారం వారికి తగినంతగా లేదని అది సమృద్ధి అయిన ఆహారం కాదని పరోక్షంగా కర్షకుని వర్ణించినప్పుడు మాకు తెలిసింది. భాష తెలియడం ఎంత అవసరమో విశదీకరించడానికే నేను ఈ సంభాషణలను వివరిస్తున్నాను.

చైనా పరిస్థితిగతులను కడు జాగ్రతగా పరిశీలించగలగాలన్నా, వాటిని విమర్శించగలగాలన్నా చైనా చరిత్ర తెలియడం, చైనా భాషలో వ్రాయబడిన పత్రికలను చదవగలగడం చాలా అవసరం. చైనా గురించి విదేశీయులు, పత్రికా విలేకరులు ఇంటి దగ్గరే తగు శిక్షణ పొంది చైనా భాషలో వ్రాయబడిన పత్రికలను వివరించగలిగిన సమర్థత కలిగి వుండాలి.

జనవాక్యం

నూలు మిల్లుల మూసివేతద్వారా చేనేత పరిశ్రమకు కలిగే నష్టం

చేనేత పరిశ్రమ కేవలం మిల్లు నూలుపై ఆధారపడి వున్నది. వస్త్రాల మిల్లులకు పరస్పరం ఎదే నూలుకంటే చేనేత పరిశ్రమకు 33½ శాతం హెచ్చు ధరకు నూలు లభిస్తున్నది.

ఇటీవల ఇండియన్ కాటన్‌మిల్స్ ఫెడరేషన్‌వారు నిర్ణయించిన ధరలపై హెచ్చుగా మిల్లులు నూలును సరఫరా చేస్తున్నాయి. 1964లో ప్రభుత్వం చేనేత పరిశ్రమకు ఇదే నూలుపై ఎక్స్‌టెన్ డ్యూటీ విధించారు. కాని వస్త్రాల మిల్లులకు సరఫరా అయే నూలుపై ఎక్స్‌టెన్ డ్యూటీ లేదు.

చేనేత వస్త్ర తయారీదారులు ఎంతగా అభ్యర్థించినప్పటికీ ప్రభుత్వంవారు ఎక్స్‌టెన్ డ్యూటీని తగ్గించక 1963-67 లో 8½% నుంచి నాలుగు సంవత్సరాల కాలం వరకు నూలుపై డ్యూటీ పెంచారు. తీసుకోబోయే నూలు దియపై తగ్గింపు వల్ల మిల్లు వారు నూలు ధరను ఎక్కువగా పెంచారు.

ఇటీవల పరిస్థితులలో ఇండియన్ కాటన్ మిల్స్ ఫెడరేషన్ వారు ప్రతి కొరతగా వున్నదనే సాకుతో వచ్చే నెల 19 వ తేదీ నుంచి పదిహేను రోజులపాటు నూలు మిల్లులను మూత వేయవలసినదిగా నిర్ణయించారు.

ఎన్నడు లేనంతగా ప్రస్తుతపు చేనేత పరిశ్రమలో ఏర్పడిన మాంద్య పరిస్థితులలో ఈ నూలు మిల్లులను మూసివేస్తే నూలు సరఫరా విపరీతంగా పెరిగి పరిశ్రమకు నూలు పరిగా దొరకక లక్షలాది చేనేత పారిశ్రామికులకు పనిలేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుంది.

ఇండియన్ కాటన్‌మిల్స్ ఫెడరేషన్ వారు ప్రభుత్వం నూలు, వస్త్రాలపై కంట్రోల్ రద్దుచేస్తే నూలు అధిక ఉత్పత్తి అగలదని, ధరలు స్థిరంగా వుంటాయని చెబుతున్నారు. దీనిని బట్టి విలువగా క్రమత్తిరగడంవల్ల నూలు మిల్లులు మూసివేయబడుతున్నారో లేక కంట్రోళ్ళు రద్దు చేయడం వల్ల కలిగే స్వప్రయోజనాల నిమిత్తం నూలు మిల్లులు మూసివేయదలచుకున్నారో స్పష్టంగా అర్థంచేసుకోవలసిన విషయం.

ప్రభుత్వంవారు ఫెడరేషన్‌వారి నిర్ణయం ప్రకారం నూలు మిల్లులు మూసివేయడానికి అనుమతిస్తే చేనేత పరిశ్రమ ప్రమాదంలోనికి నెట్టబడుతుంది. కర్షకులు ఎదుర్కోవలసిన వస్త్రాలు, కర్షక ప్రభుత్వంవారు నూలు మిల్లులను మూసివేయకుండా, చూడవలసిన, చేనేత పరిశ్రమకు వరకూ అయే నూలుపై ఎక్స్‌టెన్ డ్యూటీని రద్దుచేయవలసిన కోరుతున్నాము.

బెజవాడ రామన్న
ప్రధాన కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ హ్యాండ్లూమ్ వీవర్స్
అసోసియేషన్, గుంటూరు.

వార్తల లోని వ్యక్తి
పూరి శంకరాచార్య

పూరి శంకరాచార్య ఒక వ్యక్తి పేరుకాదని, ఒక పీఠాధిపతి బిరుదు అని ఈ పరికి పాఠకులలో చాలామందికి తెలిసే వుండాలి.

ఆదిశంకరుడు భారతదేశంలో తూర్పున పూరీ జగన్నాథం, పశ్చిమాన ద్వారకాపీఠం దక్షిణాన శృంగేరీపీఠం, ఉత్తరా

"పోర్చుగల్ పై చట్టబద్ధమైన ఆర్థిక ఆంక్షలు విధించాలి"

జనరల్ అసెంబ్లీ ధర్మకర్తృత్వ సంఘంలో భారత ప్రతినిధి శ్రీమతి అహమ్మద్ అభ్యర్థన

న్యూయార్క్, నవంబర్ 29 —

పోర్చుగల్‌పై చట్టబద్ధమైన ఆర్థిక ఆంక్షలు విధించాలని ఐక్య రాజ్య సమితిని విజ్ఞప్తి ఇండియా కోరింది.

జనరల్ అసెంబ్లీ ధర్మకర్తృత్వ సంఘం సమావేశంలో భారతీయ ప్రతినిధి శ్రీమతి సుందర్ ఎన్.అహమ్మద్ ప్రసంగిస్తూ పోర్చుగల్ వలసలలో నెలకొని వున్న అంతర్జాతీయ శాంతి, భద్రతలకు ప్రమాదకారిగా పరిణమించినదని పేర్కొంటూ ఈ విషయం గురించి పోర్చుగల్‌పై చట్టబద్ధమైన ఆర్థిక ఆంక్షలు విధించడం ఒకే మార్గమైన చర్యగలదని వ్యక్తంచేశారు.

ఆఫ్రికాలో ఈ చిన్నదేశం తలబిడుసుగా ప్రవర్తించడానికి కారణం తాత్కాలిక వలస దేశాలతో దానికి గల సంబంధాలేనని ఇండియా నమ్మజేస్తున్నదని ఆమె చెప్పారు. ఆ ప్రాంతంలోని మూడు దేశాలు-అంగోలా, మొజాంబిక్, పోర్చుగీస్ గినియా ఇప్పటికీ ఆన్న రీతిలో వ్యవహరించాలని శ్రీమతి అహమ్మద్ ఉద్ఘాటించారు.

స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల సాధనకు పోర్చుగల్ వలసలలోని ప్రజలు జరుపుతున్న పోరాటం న్యాయబద్ధమైనదని ఇండియా భావించినదని భారతీయ ప్రతినిధి చెప్పారు. స్వాతంత్ర్య యోధులకు ఇండియా గతంలో మద్దతుకూడా కోర్చినదని, అట్టి సహాయాన్ని కొనసాగించగలదని కూడా ఆమె అన్నారు.

భారత ప్రతినిధివర్గంలో మరొక సభ్యుడు మైథిలి శివరాజన్ ప్రసంగిస్తూ పోర్చుగల్ అంతర్జాతీయ వలసల విధానం వల్ల ఆఫ్రికా ఖండంలో పరిస్థితి మరింత ప్రమాదకరమైనదని పేర్కొన్నారు.

పోర్చుగల్‌కు సహాయాన్ని నిలిపివేయాలని అన్ని దేశాలకు ఇండియా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది.

పోర్చుగల్‌కు సహాయం నిలిపివేత

న్యూయార్క్, నవంబర్ 29 — పోర్చుగల్ ఆఫ్రికా కాలనీలకు అన్ని రకాల సహాయాలు నిలిపివేయాలని ఐక్యరాజ్య సమితి ఆఫ్రికా కమిటీ సంఘం ఆదివారం సూచించింది. ఈ సంఘం ఆఫ్రికా వ్యవహారాల నిమిత్తం ఏర్పాటైన సమితి 14 వ సమావేశంలో ఈ తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో అనుకూలంగా 72, వ్యతిరేకంగా 11 దేశాలు (అమెరికాతో సహా) ఓటు చేయగా 26 దేశాలు (బ్రిటన్, ఫ్రాన్సుతోసహా) ఓటింగ్‌లో పాల్గొనలేదు.

ఆఫ్రికా వ్యవహారాల సమితి సంతకం తమ స్వతంత్ర స్వభావం అంతర్జాతీయ పరిస్థితి పరిశీలనను సంపాదించిపోర్చుగల్ అభ్యర్థనను ఈ సమితి తిరస్కరించింది. పోర్చుగల్ అభ్యర్థనకు అనుకూలంగా 38 దేశాలు, వ్యతిరేకంగా 60 దేశాలు ఓటు చేయగా, 38 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. పోర్చుగల్‌కు అనుకూలంగా ఓటువేసిన దేశాలు ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికాలు మాత్రమే. పోర్చుగీస్ దేశాలలో మలావీ ఒకటి.

ఆఫ్రికన్ దేశాలన్నీ బలపరచిన మొదటి తీర్మానంలో ఈ మూడు దేశాలకు విగ్రహ, సాంస్కృతిక సహాయాన్ని నిలిపివేయాలని పేర్కొన్నారు

పూరీ శంకరాచార్య విడుదల

ఆయన దీక్ష శాంతికి భంగం కలిగించదని ప్రభుత్వం భావన

ప్రివెంటివ్ డిటెన్షన్ ఉత్తర్వు ఉపసంహరణ

పూరీ, నవంబర్ 28—

పూరీ గోవర్ధనపీఠం శంకరాచార్యను నేటి సాయంత్రం విడుదలచేశారు. పుదుచ్చేరిలో డిటెన్షన్‌లో వున్న వీరిని మద్రాస్ నుంచి నేటి సాయంత్రం 4-5 మధ్యలో ఐ ఎ ఎఫ్ విమానంలో భువనేశ్వర్‌కు, అక్కడినుంచి కారులో పూరికి తీసుకొనివచ్చారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించడంద్వారా గోవధను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం గైకొనేంతవరకు తాము నిరాహార దీక్షను కొనసాగించగలమని జగద్గురు పూరీ శంకరాచార్య విన్న ఇక్కడ తెలిపారు.

జగద్గురు శంకరాచార్య అతిథిగా నివాసమైన "గోవర్ధన్ మఠం"వద్ద నిన్న సాయంత్రం పూరీ శంకరాచార్యను నిర్బంధంనుంచి విడుదలచేయడం జరిగింది.

తమ నిరాహారదీక్షను కొనసాగించే కాలంలో తాము మఠంలోనే గడపగలమని, సమావేశాలు లేదా సదస్సులలోగాని ఉపన్యసించబోవని జగద్గురు శంకరాచార్య విన్న పి. టి. ఐ. విలేకరికి తెలియజేశారు.

హోంశాఖ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 28 — నేటి రాత్రి హోం శాఖ ప్రతినిధి ఒకరు గోవర్ధన పీఠం శంకరాచార్యపై కేంద్రప్రభుత్వం ప్రివెంటివ్‌డిటెన్షన్ చట్టాన్ని ఉపసంహరించినదని, పూరీలో వారిని విడుదల చేశారని తెలిపారు.

ఈ జగద్గురువు పీఠం పూరీ కావున వారిని అక్కడికి చేర్చడమైందని, వారి ఉపవాసదీక్ష శాంతి భద్రతలకు ప్రమాదాన్ని కలిగించదని ప్రభుత్వం భావిస్తున్నందున వీరిపై విధించిన ప్రివెంటివ్‌డిటెన్షన్ చట్టాన్ని ప్రభుత్వం ఉపసంహరించినదని ఈ ప్రతినిధి వివరించాడు.

ఢిల్లీలో 81 మంది అరెస్టు

న్యూఢిల్లీ, నవంబర్ 28— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నివాస గృహం ముందు 81 మంది గోవధ నిషేధ ప్రదర్శకులను నాయకత్వంవహించిన మహామండలేశ్వర్ పూర్ణానంద (హరిద్వార్), స్వామి హరికిషన్ (హిమాచల్‌ప్రదేశ్) పోలీసులు అరెస్టుచేశారు.

నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందుకు దాదాపు చౌక్‌లో హరియానాకు చెందిన మరొక 20 మందిని అరెస్టుచేశారు.

నేడు మొత్తం 81 మందిని అరెస్టు చేశారు.

చెడ్డ పిల్లవాడుగా ప్రణాళికా సంఘం

హైదరాబాద్, నవంబర్ 28—కి ప్రణాళికా సంఘం రాష్ట్రాలన్నింటి "చెడ్డ పిల్లవాడుగా" మారిపట్టు ప్రణాళికా సంఘం వత్తిడు శ్రీ ఎస్. జి. బార్వే నేడు పేర్కొన్నారు.

అయన నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, తమ రాష్ట్రాలను విర్లక్ష్యం చేస్తున్నట్టు, వెనుకబడి వున్నట్టు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆరోపిస్తారని, అవన్నీ ప్రణాళికా సంఘం కారణమని అభియోగం మోపుతారని అన్నారు.

ముఖ్యమంత్రులందరికీ అనంతృప్తి కలిగించ గలిగిన మనతను ప్రణాళికా సంఘం పొందినట్టు అయన అన్నారు.

వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యంచేసినట్టు వచ్చే విమర్శ అంతగా హేతుయుక్తంకాదని అయన అన్నారు.

ఏవో కొన్ని ప్రాంతాలు మినహాయించితే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినదని అనలేమని, అంతులేని అవసరాల నత్తిరికింద పరిగిపోతూ ప్రణాళికా సంఘం పనిచేయవలసివస్తున్నదని అయన అన్నారు.

నల్లగొండ ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం నెంకొల్పే 180పారిశ్రామిక పథకాలలో హెచ్చుభాగం లోగడ విస్మాణంలో వున్నవాటి కొనసాగింపు మాత్రమేనని అయన వివరించారు.

పారిశ్రామిక పథకం నిర్ణయించడంలో మూలమూత్రం విదేశమారక ద్రవ్యం పొదుపు, దిగుమతులకు ప్రత్యామ్నాయంగా పరకుల ఉత్పత్తి అని అయన వివరించారు.

నెల్లూరులో విద్యార్థుల సమ్మె విరమణ

నెల్లూరు, నవంబర్ 29—విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించాలని నెల రోజుల నుంచి సమ్మె చేస్తున్న స్థానిక విద్యార్థులు సమ్మెను విరమించి, నేటినుంచి తరగతులకు హాజరవాలని నిర్ణయించారు.

స్థానిక విద్యా సంస్థలకు చెందిన ప్రతినిధులు నిన్న సాయంత్రం ఇక్కడ సమావేశమై ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. విద్యార్థుల క్యారాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. హెచ్. మాంకొండయ్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించాడు. సమ్మెకు శాంతియుతంగా నిర్వహించినందుకు విద్యార్థులను, సహకారమందించిన సందర్భాలను పౌరులను ఈ సమావేశంలో అభినందించారు.

నెల్లూరులో ట్రాక్టర్ దెబ్బకు స్త్రీ మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, నవంబర్ 29 — ఇక్కడ ఈ నెల 25 వ తేదీ సాయంత్రం జవహర్‌లాల్ రోడ్డులో ఒక ట్రాక్టరును రిపేరు చేసి, ట్రయల్ చూచుకొనే సందర్భంలో ట్రక్కింగ్ తిప్పడంలో గోడకు కొట్టుకొని తలక్రింద లైపడి, అక్కడే అసిస్టెంట్ సెంట్రల్ ఎక్సైజ్ అసిస్ట తోటమూరి గోవిందస్వామి భార్య శ్రీమతి చెల్లెమ్మ అనిపు చిమ్మి వస్తుండగా ట్రాక్టరు జామెను ఢీకొనగా ఆమె కాలు విరిగిపోయినది. తలదగ్గర బలమైన గాయాలు తగిలాయి. ఆమెను వెంటనే హాస్పిటల్‌కు తీసుకొనివెళ్ళగా, మరునాటి ఉదయం ఆమె అక్కడ చనిపోయినది. మూడవ టౌన్ పోలీసుస్టేషన్ వారు దర్యాప్తుజరుపుకున్నారు.

శ్రీ రామకృష్ణారావు మృతికి శ్రీకాకుళంలో సంతాపం

శ్రీకాకుళం, నవంబర్ 29 — ఈ నెల 21వ తేదీన సింగపూర్‌లో మరణించిన ప్రసిద్ధ కాంగ్రెసువాది కాకూరి రామకృష్ణారావుకు బోసాడులర్పిస్తూ శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు ఇక్కడ సమావేశమయింది. కోవలెటివ్ పెంటర్ బ్యాంకు ఉపాధ్యక్షులు శ్రీ కె. బైరాగి నాయుడు సమావేశానికి అధ్యక్షత వహించారు.

స్వాతంత్ర్య పోరాటంలో శ్రీ రామకృష్ణారావు పోషించిన పాత్రను గురించి శ్రీయుతులు పి. సూర్యనారాయణ, బి. కృష్ణమూర్తి ప్రసంగించారు.

ఉస్మానియా చట్ట సవరణపై అపీలు

నేడే సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ, నవంబర్ 28—

ఉస్మానియా విశ్వవిద్యాలయ చట్టానికి చేసిన సవరణ చెల్లనేరదని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తాము పెట్టుకున్న రిట్ పిటిషన్ హైకోర్టు కొట్టివేయడంపై విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి మన పిటిషన్ చేసుకున్న అపీల్ రేపు మంగళవారం విచారణకు వస్తుంది.

ఈ అపీల్‌ను విచారించే అయిదుగురు జడ్జీల బెంచికి ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షత వహిస్తారు.

1964 ఏప్రిల్ 30వ తేదీనుంచి అయిదు సంవత్సరాల కాలపరిమితికి శ్రీ రెడ్డి వైస్ చాన్సలర్‌గా నియమించబడినా, ఈ విశ్వవిద్యాలయ చట్టానికి రాష్ట్రపతి ఆమోదం చేసిన సవరణవల్ల ఆ సవరణ అమలులోకి వచ్చిన తేదీనుంచి 90 రోజులలోగా పీఠం వదలిన కోర్కెనవలసివుంటుంది. శ్రీ రెడ్డి ఈ సవరణ చెల్లదని తాత్కాలికంగా కూడుకొన్నదని, తమ కొలగింపుపై తగు సంజాయిషీ చెప్పకూనే అవకాశాన్ని ఇవ్వడంలేదని ఈ ప్రకటనలో తెలుపుకున్నారు.

ఉత్పత్తిదారుల సంఘం

చందూలాల్ బరదారీ పారిశ్రామికవాటికలో

హైదరాబాద్, నవంబర్ 28 — చందులాల్ బరదారీ పారిశ్రామికవాటికకు చెందిన వివిధ పారిశ్రామికవేత్తలు మొన్న ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో "ఉత్పత్తిదారుల సంఘం"ని ఏర్పాటు చేసుకొన్నారు.

శ్రీ పరమానంద పంపి అధ్యక్షులు, శ్రీ జి. సుధాకరరెడ్డి ఉపాధ్యక్షులు, శ్రీ ఆర్. కృష్ణమూర్తి కార్యదర్శి, శ్రీ రామప్పగారి సంయుక్త కార్యదర్శి, శ్రీ జవహర్‌లాల్‌గుప్తా కోశాధికారి, మరి అనుగుడు సభ్యులు మరి కొందరు ఎన్నుకొన్నారు.

ఉన్నత విద్యకు, సాంకేతిక విజ్ఞానానికి, పారిశ్రామిక పరిశోధనకు సంబంధించిన సమస్యలపై మూడురోజులపాటు కొనసాగగల విద్యార్థోద్యోగి డిసెంబర్ ఒకటవ తేదీన ప్రారంభం కానున్నట్టు న్యూఢిల్లీ వార్త.

ఘూంసీబజార్, చుడీబజార్లలో ఉద్రిక్త పరిస్థితి

జాగత్త చర్యగా పోలీసులచే ముగ్గురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 28—

హైదరాబాద్ నగరంలో మార్వాడీలు అధికంగా నివసించే ప్రాంతమగు ఘూంసీబజారు, చుడీబజార్లలో నేడు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇక్కడ అన్ని దుకాణాలు, వ్యాపారసంస్థలు నేడు పూర్తిగా మూసివేయబడినవి.

నేటి పేరు వరకు ముసి, అల్లరులు రేకెత్తించాలన్న ఉద్దేశంతో ఆ సాంఘిక దోరజిగల వ్యక్తులు కొందరు అన్ని దుకాణాలు కాలాలకు గొడ్డు మాంసాన్ని పెట్టారట. ఉదయం తమ దుకాణాలు తెరవడానికివచ్చిన వారికి ఈ దృశ్యం ఆందోళనను, ఉద్రేకాన్ని కల్గించింది.

పోలీసువారు అల్లర్లు బయలుదేరగలవేమో నని తలచి ఈ ప్రాంతంలో తగు జాగ్రత్త చర్యలు తీసుకొనడంతో ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు. అన్ని దుకాణాలు పూర్తిగా మూసివేయబడినాయి.

పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఎస్. నరసింహమూర్తి నేటి సాయంత్రం పత్రికలవారితో మాట్లాడుతూ, పరిస్థితి ప్రశాంతంగానే వున్నదని, ఆప్రాంతంలో అయిదుగురు, అంతకన్నా ఎక్కువమంది గ్రోగవడాన్ని తాము అనుమతించడంలేదని తెలిపారు.

పోలీసులు జాగ్రత్తపడ్డగా ఈ ప్రాంతంలో ముగ్గురు వ్యక్తులను తమ అదుపులోకి తీసుకున్నారు.

పత్తెనపల్లి, నవంబరు 29—గుంటూరు జిల్లా పత్తెనపల్లి తాలూకా గణపవరం శ్రీ అంజనేయ పరకోర్ట పేరా సహకార పరపతి సంఘం మహాజనసభ ఇటీవల శ్రీ ఎం. రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగినది. ఈ కిందివారిని మాతవ పాలకవర్గం సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: శ్రీ మండవ వెంకటప్పయ్య (ప్రెసిడెంటు), శ్రీ ముద్దా వెంకటరెడ్డి (వైస్ ప్రెసిడెంటు), శ్రీ మండవ వెంకటసుబ్బారెడ్డి, శ్రీ బత్తుల వెంకయ్య, శ్రీ నర్రా లక్ష్మీనరసయ్య సభ్యులు.

తిరుపతిలో విద్యార్థుల సమ్మె విరమణ

వచ్చే ఒకటవ తేదీ నుంచి ఇంజనీరింగ్ కాలేజీకి హాజరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

తిరుపతి, నవంబరు 29 — నిన్న శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కాలేజీ, శ్రీ వెంకటేశ్వర ఆర్ట్సు కాలేజీ, శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్‌లు తెరవబడ్డాయి. విద్యార్థులందరూ తరగతులకు హాజరవుతున్నారు. మిగిలిన కాలేజీలుకూడా యథావిధిగా నడిపిస్తున్నాయి.

అయితే, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు నూత్రం 30 వ తేదీ వరకు సమ్మెచేయదలచారు. గతరాత్రి ఇంజనీరింగ్ విద్యార్థులు సమావేశమై వచ్చేనెల ఒకటవ తేదీనుంచి కాలేజీకి హాజరు కావలెనని నిర్ణయించారు.

కేంద్ర ప్రభుత్వానికి విధుల లక్ష్యమైన పదు విశ్వాలలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మించేందుకు నిర్ణయిస్తే తన మంత్రి పదవికి రాజీనామా ఇవ్వగలనని కేంద్రమంత్రి శ్రీ వీలం వంజీవరెడ్డి ప్రకటనతో తాము సంతృప్తిచెందినట్టు వారు తీర్మానించారు. శ్రీ సత్తి శేషయ్య త్యాగానికి వారు అభినందిస్తూ, ఇక తమ నిరాహార దీక్షను విరమించవలసినదిగా కోరారు. వారి అంతరంగం తమ కానవచ్చినట్లు సత్యాగ్రహానికి దారితీసిన ప్రధాన కారణాలు సత్యులకు వారుతమ అభినందనలు తెలిపారు.

తిరుపతిలో విధించిన 144వ సెక్షన్ 29వ తేదీతో ముగుస్తుంది.

ఇండియాలో అయిదు పోట్లి విత్తనాల క్షేత్రాలను నెలకొల్పడానికి సోవియెట్ సహాయాన్ని అందజేసే ఒప్పందం పత్రాలను ఢిల్లీలో రాయబారి శ్రీ బెలిడిక్టోవ్ (ఎడమ వైపు), కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ బి. శివరామన్ పరస్పరం అందజేసుకుంటున్నారు

కృష్ణాజిల్లాలో దాళ్వా నీటిసరఫరా

80 వేలఎకరాల వాణిజ్యపంటలకు, ఒక లక్ష 15 వేల ఎకరాల వరి సాగుకు సదుపాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 28— కృష్ణా జిల్లాలో రెండవ పంటకు నీటి సరఫరా విషయం చర్చించడానికి నేటి మధ్యాహ్నం జిల్లా ఇరిగేషన్ సమావేశం విజయవాడలో పట్ట కలెక్టరు కార్యాలయంలో జరిగింది.

సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ బి. శంకర్, ఎస్.పి. శ్రీ వేంకటనరసింహారావు, డి. ఆర్. శ్రీ పి. నరసయ్య, ఏ. డబ్ల్యు. అధికారులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, శాసనసభ్యులు శ్రీ పేట బాపయ్య, తిరువయ్య, శాసనమండలి సభ్యులు హాజరయ్యారు.

సమావేశ పరిణామం తెలిసికొనడానికి జిల్లా మూడు మూలలనుంచి, వందలాది రైతులు కూడా వచ్చారు.

జిల్లాకో రెండవ పంటకు రెండు లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయవచ్చునట్టు తెలియవచ్చింది. ఈస్టరన్ డెల్టాకు 86 వేల ఎకరాలకు, సెంట్రల్ డెల్టాకు 21 వేల ఎకరాలకు ఏలూరు కాల్వకు ఎనిమిది వేల ఎకరాలకు, గుంటూరు జిల్లాకు 84 వేల ఎకరాలకు నీరు సరఫరా చేయడానికి అధికారులు ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలియవచ్చింది.

వాణిజ్య పంటలకుగాను మనూరు 80 వేల యెకరాలకు కూడా నీరు అందజేయనున్నట్టు, సమావేశంలో ఒక నిర్ణయం జరిగినట్టు తెలియవచ్చింది.

చెరకు పంటకు 34 వేల ఎకరాలకు, ప్రత్తిపంటకు 34 వేల ఎకరాలకు, వేరుశనగ పంటకు 12 వేల ఎకరాలకు నీరు సరఫరా చేయుటకు అంగీకరించినట్టు తెలియవచ్చింది.

ప్రథమ పంటకు నష్టపోయిన భూములకు, టెయిల్ ఎండ్ భూములకు ప్రాధాన్యతనుంగా నీరు అందజేయాలని, అనంతరం మిగతా భూముల విషయం ఆలోచిస్తారని తెలిసింది.

కృష్ణా, గుంటూరు జిల్లాలకు 7:5 నిష్పత్తిలో రెండవ పంటకు నీరు అందజేయాలనే ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలియవచ్చింది.

సమావేశంలో ప్రతి ప్రతిపాదన ఏ యే గ్రామాలకో ఎంత భూమికి నీరు అందజేయాలి అనే విషయంపై కొన్ని సూచనలు చేయడం జరిగింది.

ఏ ఏ కాల్వపై, ఏయే గ్రామాలకు ఎంత నీరు అందజేయగలం భూములకు రెండవ పంటకు నీరు అందజేయగలం అనే విషయం తమ అధికారులతో చర్చిస్తామని, రెండు మూడు రోజులలో ఒక నిర్ణయం జరిగినా, ప్రకటించగలనని ప్రధానమంత్రులకు జిల్లా కలెక్టరు తెలియచేసినట్టు తెలియవచ్చింది.

విజయవాడలో 144 సెక్షన్ పొడిగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 28—విజయవాడ, గుణదల, పటమట గ్రామాలలో అమలులో వున్న 144 సెక్షన్ నిషేధాజ్ఞ రెండవ తేదీతో అంతంకానున్నది.

ఈ సెక్షను పై గ్రామాలలో నిషేధాజ్ఞ అయిదవ తేదీ అర్ధరాత్రివరకు పొడిగించడం జరిగిందని తాలూకా సబ్ ఇన్స్పెక్టరు నేడు ఇక్కడ తెలియచేశారు.

మెడాన్‌లో చైనీస్ అస్త్రశస్త్రాల ధ్వంసం

ఇండోనీసియా యువకుల చర్య

జకర్తా, నవంబర్ 28—ఉత్తర సుమత్రా రాజధాని మెడాన్‌లో ఇండోనీసియా యువకులు చైనీస్ దుకాణాలపై దాడిచేసి కొట్టుకున్నారు. ఈ సందర్భంగా 15 మంది యువకులు అరెస్టు చేయబడినారు. ఇండోనీసియా విద్యార్థులు దారికాచి చైనీస్‌ను కొట్టారు. వారి స్థానిక వలస కార్యాలయంపై దాడిచేశారు. కొన్ని వారాలనుంచి ఈ పట్టణంలో చైనీస్ అస్త్రులకు ఇండోనీసియా యువకులు నష్టం కలిగిస్తున్నారు.

నిజామాబాద్‌లో 43 మంది అరెస్టు

హైదరాబాద్, నవంబరు 28— నేటి సాయంత్రం అందిన అధికారిక సమాచారాన్నిబట్టి నిజామాబాద్‌లో 43 మందిని పోలీసులు అరెస్టుచేశారు. నిన్నటి అల్లర్ల సందర్భంగా ఈ అరెస్టులు జరిగాయి.

ఎన్నికలఅనంతరం రాష్ట్ర నాయకత్వం మార్పు?

లోకసభకు పోటీ చేయాలని శ్రీ కామరాజ్ శ్రీ బ్రహ్మానందరెడ్డికి సూచించారట

శ్రీ సంజీవరెడ్డికి తిరిగి ఆంధ్రవ్యవహారాల అప్పగింతకు అధిష్ఠానవర్గం సుముఖత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 28—

వచ్చే సాధారణ ఎన్నికల అనంతరం రాష్ట్ర నాయకత్వంలో మార్పు సంభవమని ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి రేపు మద్రాసు వెళ్ళి అక్కడ శ్రీ కామరాజ్‌తో సంప్రదింపులు జరపడానికి ఎంతో ప్రాధాన్యమిస్తున్నారు.

లోకసభకు పోటీచేయవలసివచ్చినా శ్రీ కామరాజ్ శ్రీ బ్రహ్మానందరెడ్డికి సూచించారని, అనధికారంగా శ్రీ సంజీవరెడ్డి ఎన్నికల అనంతరం రాష్ట్ర రాజకీయాలలోకి ప్రవేశించడానికి మార్గం సుగమం చేయవలసినదిగా పేర్కొన్నారని రాజకీయ పరిశీలకుల ద్వారా నేడు తెలియవచ్చింది.

కాంగ్రెసు పార్టీ సమైక్యత, సుస్థిర పరిపాలన వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు విజయసాధనకై రాష్ట్రానికి తిరిగి శ్రీ సంజీవరెడ్డి రావడం అవసరమని శ్రీ కామరాజ్, కాంగ్రెసు అధిష్ఠానవర్గంలో ఒక వర్గం కూడా భావిస్తున్నట్టు తెలియవచ్చినది.

రాష్ట్ర పరిపాలన రోజురోజుకు క్షీణించడం గురించి ప్రధానికి, కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి పెక్కు వినతికలు అందినట్టు తెలుస్తున్నది.

వచ్చే ఎన్నికల అనంతరం రాష్ట్ర నాయకత్వం మార్చాలనే అభిప్రాయంలో వున్నట్టు కూడ వినవస్తున్నాయి.

ఎన్నికల అనంతరం రాష్ట్ర నాయకత్వాన్ని శ్రీ సంజీవరెడ్డి స్వీకరించాలనే అభిప్రాయం పయోధ్యవర్గంలో కూడా నున్నట్టుగా వినవస్తున్నది.

తన అభిప్రాయాన్ని పయోధ్యవర్గానికి చెందిన మరొక నాయకుడు శ్రీ సంజీవయ్య ద్వారా శ్రీ కామరాజ్‌కు కొద్దిరోజుల క్రితం తెలియచేసినట్టు చెప్పబడుతున్నది.

వచ్చే శుక్రవారం నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం గురించి కేంద్ర ఎలెక్షన్ కమిటీ సమావేశం ప్రారంభం కావడం దృష్ట్యా రాష్ట్రానికి భవిష్యత్తులో ఎవరి నాయకత్వం వుండాలి అనే సమస్య ప్రాధాన్యం వహించినది.

కేంద్ర ఎలెక్షన్ కమిటీ ముందు ఉభయ వర్గాలవారు సమర్పించిన రెండు జాబితాలున్నాయి.

రెండు జాబితాలలోను 31 పేర్లు మాత్రం కలవి వున్నాయని, అందుచేత 287 మంది సభ్యులుగల అసెంబ్లీకి అభ్యర్థులను నిర్ణయించడం కేంద్ర సమావేశానికి అంత శ్రేయస్కరమైనదని కాదని అంటున్నారు.

రెండు వర్గాలవారు సిఫారసు చేయని మరికొందరు కూడా తమ అభ్యర్థనలను కేంద్రసమావేశానికి సమర్పించారని, అట్టివారి సంఖ్య కూడా గణనీయంగా వున్నదని తెలుస్తున్నది.

ఈ పరిస్థితి దృష్ట్యాను, రాష్ట్ర ఎలెక్షన్ కమిటీ సమావేశాలకు ఎ. ఐ. సి. సి. ప్రతినిధిగా హాజరయిన శ్రీ డి. ఆర్. భాటన్ నివేదిక దృష్ట్యాను శ్రీ బ్రహ్మానందరెడ్డిని లోకసభకు పోటీచేయవలసినదిగా శ్రీ కామరాజ్ సూచించారని పార్టీ దృష్ట్యా సమర్థమైన పరిపాలనదృష్ట్యా కూడా అట్టి చర్య సమంజసమని తెలిపారని అంటున్నారు.

అయితే శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ ప్రతిపాదనను తీవ్రంగా ప్రతిఘటించినట్టు తెలుస్తున్నది. అయన అంతేనాముకా కూడా గట్టిగా ఈ సూచనను తిరస్కరించినట్టు తెలుస్తున్నది.

శ్రీ కామరాజ్ సూచనను వారు అమోదించే అవకాశాలు లేవు.

శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర రాజకీయ రంగానికి రావాలని ప్రయత్నించినప్పటికి తీవ్రంగా ప్రతిఘటిస్తారనే దృఢసంకల్పంతో ముఖ్యమంత్రి అనయాయులు వున్నట్టు తెలియవచ్చింది.

ఇక ఉద్దేశంతో కేంద్ర ఎలెక్షన్ కమిటీ సమావేశాల సందర్భంలో తన బలాన్ని ఢిల్లీలో పూర్తిగా ప్రదర్శించాలని ముఖ్యమంత్రి నిశ్చయించినట్టు చెప్పబడుతున్నది.

ముఖ్యమంత్రి 19 మంది జిల్లా పరిషత్తుల అధ్యక్షులను ఢిల్లీకి రావలసినదిగా ఏమి చెబుకారని ఒక విలేకరి ప్రశ్నించాడు.

"నేను విద్యాశాఖ మంత్రిగా ఆ విషయం చెప్పాను. విదేశాంగ మంత్రిగా నేను ఆ విషయం పరిశీలించవలసి వుంటుంది." అనీన విధానం అవలంబించడంద్వారా ఇండియా పొరపాటు చేయలేదని అయన అన్నారు.

అయితే ప్రపంచంలో ఏదీ స్థిరంగా, బలపరహితంగావుండదని, 20 సంవత్సరాలనాడు విదేశాలవైపుగా చూచిన సూత్రాలు నేడు విలువైనవిగా భావించి సూత్రాలు నిర్ణయాలు. అదర్శాలు ఇప్పుడుకూడా అదేవిధంగా వుండగలవని భావించడం పొరపాటు అని శ్రీ చాగ్లా అన్నారు.

"సూత్రాలు యథాతథంగా వుంటాయి. అయితే అదనిక పరిస్థితికి అనుగుణంగా మార్చవలసివుంటుంది" అని అయన అన్నారు.

ఇండియా పాకిస్తాన్ విషయంలో మాట్లాడుతూ అవి ఇరువురి ప్రయోజనం అని అయన అన్నారు.

"నేను అభిప్రాయాన్ని మార్చుకోవలసిన లేదు. అదే తీవ్ర వైఖరి అయినట్లయితే అప్పుడు నేను తీవ్రవాదినే" అని శ్రీ చాగ్లా అన్నారు.

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య వర్తకం దాటకు మార్గదర్శకమైన తాష్కెంటు ఒప్పందం అమలుకు తాము కృషిచేయగలమని శ్రీ చాగ్లా అన్నారు.

"మేము మా స్నేహహస్తాన్ని పాకిస్తానుకు అందించాము. పాకిస్తాన్ కరచాలనం చేయవలసినదిగా చేయలేదు." అని అయన అన్నారు.

నిన్నో. ఇండియన్ సంబంధాలను గురించి అయన ప్రస్తావించి, చైనా దూరమవుతున్న ఇండియా పక్షంగా ప్రతిఘటించినదని అన్నారు.

"మనము వారిని రెచ్చగొట్టడానికి ఏమీ చేయలేదు. మనము వారితో మైత్రితో వుండాలని ఆకాంక్షించాము. అయితే స్నేహం అనేది ఇద్దరిపైన ఆధారపడి వుంటుంది" అని శ్రీ చాగ్లా అన్నారు.

శ్రీ దలైలామాకు ప్రవాస అధికారహోదా యివ్వాలని రెండు సంవత్సరాలక్రితం శ్రీ చాగ్లా అన్నారని ఇప్పుడు అదేవిషయంలో ఏమి చెబుకారని ఒక విలేకరి ప్రశ్నించాడు.

"నేను విద్యాశాఖ మంత్రిగా ఆ విషయం చెప్పాను. విదేశాంగ మంత్రిగా నేను ఆ విషయం పరిశీలించవలసి వుంటుంది." అని అయన కోరాడు.

ఎన్నికలు రానున్న తరుణంలో వివిధ సమస్యలపోరం ప్రజలు ఆందోళన చేయడంలో పొరపాటు లేదని అయన అన్నారు.

ఎన్నికల సమయంలోనే అన్ని సమస్యలనుగురించి ఆందోళన చేయాలని అన్నారు. జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. పై వారి ప్రచారం ఉద్దేశం ఇదేనని అయన అన్నారు.

కాంగ్రెసు తన అధ్యక్ష పదవిని కొనసాగించడానికి వీలుగా, ఎన్నికలను ఒకదాన్ని నిర్ణయించాలని అన్నారు.

ఇండియా, పాకిస్తాన్ స్నేహ సంబంధాలు

తన ఆకాంక్షగా శ్రీ చాగ్లా వివరణ

తాష్కెంట్ ఒప్పందం అమలుకు కృషిచేయగలనని హామీ

న్యూఢిల్లీ, నవంబర్ 29 —

ఇండియా-పాకిస్తాన్‌ల మైత్రిపట్ల తనకు విశ్వాసంవున్నదని, అయితే "అట్టి స్నేహం జాతీయ ప్రయోజనాలకు, జాతీయ ఆత్మాభిమానాన్ని, త్యాగంచేసి లేదా మన భూభాగంలో ఏ భాగాన్ని అయినా ధారాదత్తంచేసిగాని" కాదని విదేశాంగ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా స్పష్టపరచారు.

శ్రీ చాగ్లా పత్రికలవారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఈ విషయం పేర్కొన్నారు. శ్రీ చాగ్లా పాకిస్తాన్ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించారని కోవలసి వచ్చినదని వారిని పట్టిన దేశాల పత్రికలలో వెలువడిన వార్తలపై వ్యాఖ్యానించగా అయన పైవిధంగా అన్నారు.

ఈ దేశంలోని ఇతరులవలెనే తాను కాశ్మీర్ భారత భూభాగంలోనిదని అభిప్రాయిస్తున్నానని, అది ఈ దేశ అంతర్భాగమని అన్నారు.

"నేను ఆ అభిప్రాయాన్ని మార్చుకోవలసిన లేదు. అదే తీవ్ర వైఖరి అయినట్లయితే అప్పుడు నేను తీవ్రవాదినే" అని శ్రీ చాగ్లా అన్నారు.

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య వర్తకం దాటకు మార్గదర్శకమైన తాష్కెంటు ఒప్పందం అమలుకు తాను కృషిచేయగలనని శ్రీ చాగ్లా అన్నారు.

"మేము మా స్నేహహస్తాన్ని పాకిస్తానుకు అందించాము. పాకిస్తాన్ కరచాలనం చేయవలసినదిగా చేయలేదు." అని అయన అన్నారు.

నిన్నో. ఇండియన్ సంబంధాలను గురించి అయన ప్రస్తావించి, చైనా దూరమవుతున్న ఇండియా పక్షంగా ప్రతిఘటించినదని అన్నారు.

"మనము వారిని రెచ్చగొట్టడానికి ఏమీ చేయలేదు. మనము వారితో మైత్రితో వుండాలని ఆకాంక్షించాము. అయితే స్నేహం అనేది ఇద్దరిపైన ఆధారపడి వుంటుంది" అని శ్రీ చాగ్లా అన్నారు.

శ్రీ దలైలామాకు ప్రవాస అధికారహోదా యివ్వాలని రెండు సంవత్సరాలక్రితం శ్రీ చాగ్లా అన్నారని ఇప్పుడు అదేవిషయంలో ఏమి చెబుకారని ఒక విలేకరి ప్రశ్నించాడు.

"నేను విద్యాశాఖ మంత్రిగా ఆ విషయం చెప్పాను. విదేశాంగ మంత్రిగా నేను ఆ విషయం పరిశీలించవలసి వుంటుంది." అని అయన కోరాడు.

అలీన విధానం అవలంబించడంద్వారా ఇండియా పొరపాటు చేయలేదని అయన అన్నారు.

అయితే ప్రపంచంలో ఏదీ స్థిరంగా, బలపరహితంగావుండదని, 20 సంవత్సరాలనాడు విదేశాలవైపుగా చూచిన సూత్రాలు నేడు విలువైనవిగా భావించి సూత్రాలు నిర్ణయాలు. అదర్శాలు ఇప్పుడుకూడా అదేవిధంగా వుండగలవని భావించడం పొరపాటు అని శ్రీ చాగ్లా అన్నారు.

"సూత్రాలు యథాతథంగా వుంటాయి. అయితే అదనిక పరిస్థితికి అనుగుణంగా మార్చవలసివుంటుంది" అని అయన అన్నారు.

ఇండియా పాకిస్తాన్ విషయంలో మాట్లాడుతూ అవి ఇరువురి ప్రయోజనం అని అయన అన్నారు.

"నేను ఆ అభిప్రాయాన్ని మార్చుకోవలసిన లేదు. అదే తీవ్ర వైఖరి అయినట్లయితే అప్పుడు నేను తీవ్రవాదినే" అని శ్రీ చాగ్లా అన్నారు.

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య వర్తకం దాటకు మార్గదర్శకమైన తాష్కెంటు ఒప్పందం అమలుకు తాను కృషిచేయగలనని శ్రీ చాగ్లా అన్నారు.

"మేము మా స్నేహహస్తాన్ని పాకిస్తానుకు అందించాము. పాకిస్తాన్ కరచాలనం

రేషన్ తగ్గింపు

(1 వ పేజీ తరువాయి)

వివిధ దేశాలనుంచి సహాయాన్ని అందేటట్టు చూడడానికి అమెరికా ఆత్రుతపడుతున్నదని కూడా ఆయన తెలిపారు.

రానున్న కొద్ది రోజులలో అమెరికా ప్రభుత్వంతో కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకోడం సాధ్యం కాకపోతే, దిసెంబర్‌లో ఆహార ధాన్యాల నిరంతరపు రవాణాకు సమాంతరం కలగడం నివ్వండేహమా, తత్ఫలితంగా జనవరిలో ఆహార ధాన్యాలకు గాటు ఏర్పడగలదని ఈ లోటును పిల్లల వంతవరకు తీర్చుకొనడానికి ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేస్తున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం సెలవిచ్చారు.

పెద్ద ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఆహార ధాన్యాల సప్లయి కమిత్తం కొత్త ఒప్పందాన్ని సేకరించడంలో జాప్యానికి గల కారణం అమెరికన్లు రొక్కపద్దతిపై మాత్రమే తిండిగింజలను సరఫరా చేయడానికి సిద్ధంగా వున్నారనడమేనని తాను భావించడం లేదన్నారు.

పి. ఎల్. 480 కింద ఆహార ధాన్యాల సరఫరాకై తగు ఏర్పాట్లు చేసుకొనడానికి, వియత్నాం వల్ల ఇండియా వైఖరి సంబంధం వున్నట్టు తాను భావించడం లేదని శ్రీ జనవరి మంత్రి చెప్పారు.

ఆహార ధాన్యాలను మరింతగా పేకరించడానికి ప్రభుత్వం తన ప్రయత్నాలను తీవ్రతరం చేస్తున్నదని శ్రీ ఇంద్రజిత్ గుప్తాకు శ్రీ సుబ్రహ్మణ్యం హామీ ఇచ్చారు.

ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వాలు సంతృప్తికరంగా వ్యవహరించడగలవని తాను ఆశిస్తున్నట్టుకూడా మంత్రి తెలిపారు.

పి. ఎల్. 480 కింద ఆహారధాన్యాల దిగుమతి చేసికొనడం తాకికి అవమానకరమని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ వాదించారు.

ఇండియాలో ఎన్నికలు జరిగి తమకు ఇష్టమైన ప్రభుత్వం ఏర్పడేవరకు అమెరికనుకు ఆహారధాన్యాలను సప్లయి చేయడాన్ని నిలుపుదల చేస్తారా? అని ఆయన అడిగారు.

ఈ సమస్య బాధాకరమైనదని అంగీకరిస్తూ ఆ విధంగా వ్యవహరించడం ఇండియా ప్రభుత్వం విధానం కాగలదని తాను భావించడం లేదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

రెండేళ్లుగా ఏటా దుర్భిక్షానికి లోనైనప్పుడు ఆహార ధాన్యాలను పుష్కలంగా నిల్వ చేసికొనవలసి ఆవశ్యకమని శ్రీ పి. వెంకటసుబ్బయ్యకు మంత్రి చెప్పారు. దేశంలో ఆహారోత్పత్తి సాధారణ స్థాయి లోపున్నప్పుడే అది సాధ్యం కాగలదని ఆయన అన్నారు.

ఇతర వనరుల నుంచి పీలైనంత వరకు ఆహార ధాన్యాలను దిగుమతి చేసికొనడానికి ప్రభుత్వం యత్నిస్తున్నదన్నారు.

అయితే తుర్పుప్పు వలన్తు అమెరికా ఇతర దేశాలు ఇండియాకు పెద్దలో ఆహారధాన్యాలను సరఫరా చేయలేవని ఆయన తెలిపారు.

గాయపడిన ఎడుగురు ఉత్పత్తి కార్మికులకు పెద్దబడిన ప్రమాదాలు జరగడానికి అమెరికా కొన్ని షరతులను విధించిందన్న క్షుతికా వార్తలను ప్రస్తావించి, ప్రభుత్వం దేశంలోనే ఇరవై లక్షల టన్నులను సేకరించి, తాను కోరగా, ఆలస్యం చేస్తున్న పరుగు తనకిక అవసరంలేదని అమెరికాకు ప్రభుత్వం చెప్పగలదా అని శ్రీమతి దేవకీ రే అడిగారు.

అట్టి పైఖరిని అవలంబించగల స్థితిలో మనము పుష్కలంగా తాను భావించడంలేదని ఇరవైలక్షల టన్నుల వినియోగాలకు, వనరులకోసం వెంట పుష్కలంగా వంచి, చేతికి వచ్చేవరకు 1967 సంవత్సరాలకల్లా కనీసం సంతృప్తి ఆహారధాన్యాలు సమకూర్చుకోవలసివున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానపరిచారు.

శ్రీ హెచ్. వి. కామత్‌కు బదులు చెబుతూ, అక్రమంగా నిల్వచేయబడిన ఆహార ధాన్యాలను వెలికితీసే దిశలో కొన్ని రాష్ట్రాలు సమర్థంగా, ఇతర రాష్ట్రాలు విఫలమయినాయని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

జనరల్ ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

దగ్గ, ఎలెక్షన్ కమిషన్ ఇంకా తుదిగ్రహణ తీసికొనలేదని మంత్రి తెలిపారు.

దేశంలో ఏర్పడిన కల్లోల పరిస్థితుల దృష్ట్యా ఎన్నికలు కొద్దిమాసాలపాటు వాయిదా పడవచ్చునని తన సహచరులు శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ జగజీవన్ రామ్‌లు చేసిన ప్రకటనకు మంత్రి దృష్టికి వచ్చినదా అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించగా, ఎన్నికలు వాయిదా వేయడం జరగబోవన్నదే తన అభిప్రాయమని శ్రీ పాటిల్ గట్టిగా చెప్పారు.

ఆ సమయంలో కలకలో హోలైవున్న శ్రీ పాటిల్ మెడనెంటనే లేరు, తాను అట్టి ప్రకటన ఎవ్వరూ చేయలేదని తెలిపారు.

శాంతిభద్రతలను పరిరక్షించడం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని, ఎలెక్షన్ కమిషన్ ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన తర్కాలు గైకొంటగలదని విశ్వసిస్తున్నానని శ్రీ పాటిల్ అన్నారు.

జనరల్ ఎన్నికలు నిర్వహించడానికి మొత్తం ఏడు కోట్ల రూపాయలు అవుతాగలదని తన్నాయంపుగా అంచనా వేసినట్టు శ్రీ పాటిల్ తెలిపారు.

ఈ అప్పును కేంద్రం, రాష్ట్రాలు సమానంగా భరించగలవని ఆయన అన్నారు.

బిహారు ఏ. ఏ. సి. అధ్యక్షుడు శ్రీ రాజేంద్రనాథ్ మిశ్రా, ఏ. ఐ. సి. సి. మంత్రి శ్రీ రామ్‌లఖన్ యాదవ్‌లు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరమ కలుసుకొని బీహారులోని దుర్భిక్ష పరిస్థితి గురించి వివరించి, దర్శించవలసిన తెలుపుతున్నారు.

బందరు రేవునుంచి ఎగుమతులు అభివృద్ధి అవకాశాలు

పరిశీలనకు బృందం రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మచిలీపట్నం, నవంబరు 29 — భారత పారిశ్రామిక అభివృద్ధి మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎల్. అన్నా, శ్రీ జి. ఎల్. కపూర్, శ్రీ జె. ఎల్. దుగార్ (ప్రతినిధులు)లు మొన్న విజయవాడనుంచి ఇక్కడకు వచ్చారు. పరిశ్రమల శాఖ జాయింట్ డిరెక్టర్ శ్రీ విజయమద్దీన్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ క్రోవి రామారావు, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (విజయవాడ) శ్రీ కె. కృష్ణమూర్తి ప్రభృతులు కూడా ఈ పరిశీలక బృందం వెంటవున్నారు.

మచిలీపట్నం రేవునుంచి ఎగుమతి అభివృద్ధికి అవకాశాలను పరిశీలించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించేందుకు మిత్తం ఈ పరిశీలక బృందం ఇక్కడకు వచ్చింది.

మచిలీపట్నం రేవుగాని పరకల రవాణా చేసే ఓడల రాకపోకలకు అనువుగా సముద్రాన్ని త్రవ్వే పని మిత్తం ఒక డ్రెడ్జర్‌ను సప్లయి చేయవలసిన అవసరతను గురించి మచిలీపట్నం రేవు అధికారి కెప్టెన్ కొరీరా పారికి వివరించారు.

మచిలీపట్నం రేవులో ఓడలద్వారా పరకల ఎగుమతిని ప్రోత్సహించడానికి గైకొంటున్న చర్యలను గురించి రీజియన్ అసిస్టెంట్ శ్రీ కె. ఏ. సుబ్రహ్మణ్యన్ వివరించారు.

కృష్ణాజిల్లా పాలకులు ఈ బృందానికి విందు చేసింది.

నరసాపురం కోపరేటివ్ యూనియన్ పాలకవర్గం ఎన్నిక

నరసాపురం, నవంబరు 29 — పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం కోపరేటివ్ యూనియన్ పాలకవర్గం సభ్యులుగా ప్రియకుమార్ నాగంటి సత్యనారాయణ, కలిదిండి వెంకటసుబ్బరాజు, పర్తిపాటి వెంకటసుబ్బారావు, మోకా సత్యనారాయణ, దారపనేని లక్ష్మీకాంతారావు, పద్దివర్తి నరసింహమూర్తి మొన్న ఎన్నికయారు.

పాలకవర్గం కన్నుల మంచి ఏలూరు కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరెక్టరుగా శ్రీ నాగంటి సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

విడుదల సహకార సంఘంపై ఆరోపణలు

డిప్యూటీ రిజిస్ట్రార్ విచారణ

విడుదల, నవంబర్ 29 — విడుదల కోపరేటివ్ సేల్ సొసైటీలో ఎరువుల కల్తిపై వచ్చిన ఆరోపణల పరిశీలనగా డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ నారాయణస్వామి నాయుడు ప్రాథమిక విచారణ జరిపారు.

కోపరేటివ్ రీజియన్ జాయింటు రిజిస్ట్రార్ శ్రీ ఎం. వకీరుద్దీన్ సమక్ష కార్యదర్శి శ్రీ టి. సంగీతరావు, ఒంగోలు సెక్షన్ అసిస్టెంట్ అసిస్టెంటుగా తక్షణమే బదిలీ చేశారు.

రాష్ట్ర కోపరేటివ్ అధికారుల ఇతర విచారణను పూర్తియేయడానికి మాత్రమే ఈ బదిలీ ఉద్దేశించబడిందని ప్రకటించబడింది. అక్టోబర్ నెలలో ఈ సొసైటీ తీసుకొన్న 241 బస్తాల యూరియా సప్లయ్, నైట్రేట్, క్యాయం నైట్రేటు కాక్షుబ్ధ వ్యవసాయదారులకు సరఫరా చేయబడినట్లు తెలుస్తున్నది.

ఖమ్మంప్రాంతంలో 144 సెక్షన్ పొడిగింపు

ఖమ్మం, నవంబరు 29 — ఖమ్మం పట్టణంచుట్టూ అయిదుమైళ్ళ ప్రాంతం కలుపుకొని విధించబడిన 144వ సెక్షన్ ఉత్తర్వును పొడిగిస్తూ వచ్చేనెల నాలుగవ తేదీవరకు అమలులో ఉంటుందని ప్రకటించారు.

జిల్లాలోగల కొత్తగూడెం, యెల్లందు సింగరేణి, పరిధి, గార్ల పట్టణాలలో కూడా 144వ సెక్షను ప్రకటించిన ఆంక్షలు కొనసాగుతున్నట్టు తెలుస్తున్నది.

ఆకాశవాణి

గురువారం, డిసెంబర్ 1

విజయవాడ

357.1 మీ (840 కిలో పై)

ఉ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి 6.50 జపాన్ దర్శనం, 6.55 విరామ సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 కిషోరసుందరి బాబూరావు, 7.45 సంగీత శిక్షణ, 8.00 అంధ్రంలో వార్తలు. 8.30 కె. కన్నన్ : వేణువు, మ 11.45 మాతృమిక పాఠశాలకు, 12.30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే), 1.00 కె కన్నన్ : వేణువు, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు. సా 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 గ్రామలక్ష్మి, 5.50 బాలవిహార్, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 వాద్యబృందం. 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు. 6.30 వంటచిట్కాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ ఎ వలె, 7.30 చతురంగం-రూపకం, 7.45 రాగం, తానం పల్లవి. 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.40 చిత్రతరంగిణి-పిల్లల సంగీతం, 8.50 పార్లమెంటులో నేడు, 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.20 విరామ సంగీతం, 10.00 నృత్య సంగీతం ఎస్. గోపాలకృష్ణ, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

463.4 మీ (740 కిలో పై)

ఉ 3.30 వందేమాతరం, మంగళధ్వని, 6.10 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే), 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి, 6.50 వార్తగోష్ఠి. 7.00 తెలుగులో వార్తలు, 7.15 విజయవాడ వలె, 7.45 సుగంధగీత్ 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.30 విజయవాడవలె, మ 11.45 మాతృమిక పాఠశాలకు, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రపథే, 1.50 తెలుగులో వార్తలు. 2.00 లలిత సంగీత్, 2.20 విలాయత్ ఖాన్, సా 5.30 స్థానికప్రకటనలు, 5.35 గ్రామలక్ష్మి (విజయవాడ నుంచి రిలే), 5.50 బాలవిహార్ (విజయవాడ నుంచి రిలే). 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం, 6.30 వ్యావసాయిక విషయాలు. 7.00 తెలుగులో వార్తలు, 7.15 దీక్ష. 7.30 చతురంగం (విజయవాడ నుంచి రిలే) 7.45 రాగం, తానం, పల్లవి (విజయవాడ నుంచి రిలే), 8.30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుంచి రిలే). 8.40 లలిత సంగీతం, 8.57 పార్లమెంటులో నేడు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.40 ఎమ్. ఎస్. సెన్నే 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

39.42 మీ (3855 కిలో పై)

ఉ 6.00 హైదరాబాద్ ఎ వలె, 8.00 హైదరాబాద్ ఎ వలె. మ 11.45 హైదరాబాద్ ఎ వలె, 12.30 హైదరాబాద్ ఎ వలె, 1.00 ఆర్. స్వామినాథన్, 1.30 హైదరాబాద్ ఎ వలె, 2.00 ఆర్. స్వామినాథన్ 2.20 హైదరాబాద్ ఎ వలె, సా 5.30 హైదరాబాద్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ ఎ వలె, 9.20 విరామసంగీతం (ఢిల్లీ నుంచి రిలే), 9.30 హైదరాబాద్ ఎ వలె 10.00 ఎమ్. ఎస్. సుబ్రహ్మణ్యం, 10.40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్—ఎ

416.7 మీ (720 కిలో పై)

ఉ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.40 బజార్ దరలు, 6.45 వందే కామృతం, 7.30 రాగం, తానం, పల్లవి. 8.15 పల్లవి కల్యాణసుందరం, 8.45 గీతసుందరి, 9.15 రూపకం, 10.55 ఆంగ్లంలో వార్తలు, మ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.00 కర్నాటక సుబ్రహ్మణ్యం, 1.30 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగానం, సా 5.30 వ గీతసుందరి, 6.00 విరామసంగీతం, 6.20 చిత్రగానం. 6.45 పల్లవి కల్యాణ సుందరం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 ఏ వరోజు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.30 రంగనాథ కీర్తనగోష్ఠి; వీణ, 10.30 చిత్రగానం, 11.55 ఆంగ్లంలో వార్తలు, 12.00 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్—బి

211.3 మీ (1420 కిలో పై)

ఉ 6.00 మద్రాస్ ఎ వలె, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 మద్రాసు ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వందేమాతరం, 7.30 మద్రాస్ ఎ వలె. 9.00 ఆంగ్లం వార్తలు, మ 11.55 మద్రాస్ ఎ వలె, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు. 2.00 మహాభారతం, సా 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.15 మద్రాస్ ఎ వలె, 6.20 స్థానిక ప్రకటనలు, వాతావ్య వార్తలు, 6.45 మద్రాస్ ఎ వలె. 7.00 తెలుగులో వార్తలు 7.15 వాద్యసంగీతం, 8.15 అలరి, 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.45 వాద్యసంగీతం 8.50 పార్లమెంటులో నేడు 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.20 విరామసంగీతం, 10.00 మద్రాస్ ఎ వలె, 10.30 ఆంగ్లంలో వార్తలు 10.35 పాఠకరణ మాలిక, జనగణమన ప్రసార సమాప్తి.

52వ జన్మదినోత్సవం సందర్భంలో పి. సి. సి. అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డిని అభినందిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

కాంగ్రెసు గెలవవుపట్ల ముఖ్యమంత్రి విశ్వాసం

అమ్మగూడెం, నవంబరు 29 — వచ్చే ఎన్నికలలో ప్రజల కాంగ్రెసును ఏకగ్రీవంగా గెలిపిస్తారని ఆశిస్తున్నామని, ధాక్షియాగా అమ్మం దాలా చైతన్యవంతమైన ప్రాంతమని, తమ మంచిదెడ్డన తాను తెలుసుకొనే వారు ఓటు చేయగలరనే విశ్వాసం తమకున్నదని 27వ తేదీ సాయంత్రం ఇక్కడి జిల్లా కాంగ్రెసు కార్యాలయం వంటిరెడ్డి భవనంలో జిల్లాకాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ లక్కినేని నరసయ్య అధ్యక్షతనజరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆదిగా పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో పోటీలు తప్పవని, ఇది మామూలేనని ఆయన పేర్కొంటూ అన్ని పనులతో కూడిన పెద్ద భవనాన్ని నిర్మించినందుకు జిల్లా కాంగ్రెసు సంఘాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి అభినందించారు.

గత రెండు సంవత్సరాలుగా అమ్మం జిల్లా దుర్భిక్ష ప్రాంతంగా ఉన్నదని, సాధ్యమయినంతగా ప్రభుత్వం ఈ సమస్యను గురించి తగ్గించగలుగుతుందని రైతులు ఆహారోత్పత్తిని ఎక్కువ చేయ ప్రయత్నించడం లేదని ముఖ్యమంత్రి కోరారు. మరి రెండు మూడు పంటకాలాలు అమలు జరిగే వరకు మనం స్వయంపోషకం కాలేమని ఆయన అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సిద్ధారెడ్డి, జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఆనంతరెడ్డి ప్రభృతులుకూడా సభలో మాట్లాడారు. శ్రీ హీరాలాల్ మోరియా కృతజ్ఞతలు తెలిపారు.

వైస్ మిల్లర్లచే ధాన్యం కొనుగోలు నిలుపుదల

వచ్చేనెల అయిదవ తేదీనుంచి అమలుకు

కృష్ణాజిల్లా సంఘం కార్యవర్గం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, నవంబరు 29—

డిసెంబరు అయిదవ తేదీ నుంచి ధాన్యం కొనుగోలు నిలిపివేయవలసిందిగా మిల్లర్లను ఆదేశిస్తూ కృష్ణాజిల్లా మిల్లర్ల సంఘ కార్యనిర్వాహక వర్గ సమావేశంలో తీర్మానించారు.

ఈ విషయాన్ని చర్చించడానికి దీనికంటే మూడవరోజున కృష్ణాజిల్లా మిల్లర్ల సంఘ సమావేశాన్ని ఏర్పాటుచేస్తూ తీర్మానించారు.

నిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ జె. పి. ఎల్. గ్విన్ ఆహారసమస్యను జిల్లాకలెక్టర్‌తో చర్చించుటకు ఇక్కడకు వచ్చారు. జిల్లా మిల్లర్ల తరపున ఒక బృందం కలుసుకొని ఇటీవల ధాన్యానికి రేటు పెంచిన నిష్పత్తిలో బియ్యానికికూడా రేటు పెంచాలని వారు కోరారు.

కమిషనర్ తాయదారులకి సమాధానమిస్తూ, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన కొనుగోలుధరలు యథాతథంగా కొనగలదని, బియ్యం రేటు పెంచుటకు ప్రస్తుతంలో ఆస్కారం లేదని అన్నారు.

శ్రీ గ్విన్ చెప్పిన విషయాన్ని నేటి సాయంత్రం జరిగిన అత్యవసర కార్యనిర్వాహక వర్గ సమావేశంలో చర్చించి, ఇవి బహు ఆదరణ లేని మంచి మిల్లరు ధాన్యం కొనుగోలు నిలుపివేయాలని తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ మిల్లర్ల సంఘం ఇటీవల సమావేశమై నవంబరు 30 తేదీ నుంచి ప్రభుత్వం బియ్యం ధరను పెంచకపోతే, ధాన్యం కొనుగోలు నిలిపివేయవలసి వస్తుందని, ఈ లోపుగానే ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాలని కూడా తీర్మానించారు.

కొన్ని జిల్లా సంఘాలు ధాన్యం కొనుగోలు అపివేయాలని నిర్ణయిస్తూ తీర్మానించడం జరిగింది.

పే కమిషన్ నివేదిక

ఆలస్యమైతే జీతాలు నాల్గవవంతు పెంచాలి"

— రాష్ట్ర ఉద్యోగుల కార్యాచరణ సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 29—

డిసెంబర్ 15 వ తేదీలోగా పే కమిషన్ తన నివేదికను సమర్పించాలని, అలా జరగనిపక్షంలో ప్రభుత్వం, ఉద్యోగులకు 15 శాతం మేరకు జీతాన్ని పెంచాలని రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం నేడు తిరిగి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర ఎన్. జి. ఓ సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు నేడు పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ, గత సంవత్సరం ఏప్రిల్‌లో ఏర్పాటుచేయబడిన ఒక సభ్యుడు కల పే కమిషన్ 18 మాసాలు గడచినా, నివేదిక నివ్వలేదని అన్నారు.

ఉద్యోగులు పే కమిషన్‌పట్ల విశ్వాసాన్ని కోల్పోయారని, వారు పే కమిషన్ నుంచి ఏమీ ఆశించలేరు, పే కమిషన్, పే కమిషన్ రూపం పొందిందని అనుకోవడం లేదని చెప్పారు.

సంయుక్త కార్యాచరణ సంఘం రూపొందించిన అంచెలవారీ కార్యక్రమం ప్రకారం డిసెంబర్ ఆరవతేదీన పోరాట ప్రారంభ కి చిహ్నంగా, "ప్రదర్శనదినాన్ని" జరుపనున్నట్టు ఆయన తెలిపారు.

ఆటు పిమ్మట జనవరి మొదటివారంలో నల్ల విజయపుల ఉద్యమం సాగుతుందని, దీనికి పలితం లేనిపక్షంలో పోరాటాన్ని తీవ్రతరం చేసి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల దృష్టికి కొనిపోగలమని ఆయన చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, శ్రీ శ్రీరాములు వచ్చే ఎన్నికలలో పోటీ చేయడానికి ఎన్. జి. ఓ ప్రతినిధులు కొందరు తమ ఉద్యోగాలకు రాజీనామాలు విసిరి పక్షమార్చి శ్రోసిపుచ్చలేదు.

జాతీయ గీతాన్ని ఎలా గౌరవించాలి?

కొత్తగూడెం సభలో సందేహం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కొత్తగూడెం, నవంబర్ 29 — జాతీయ గీతాన్ని నాయకులు మాత్రమే గౌరవించాలా? ఈ వందేమాతరం "సర్వజన్ అర్థమయ్యే భాషలో పాడగలిగితే బాగుంటుంది" అని ఆదివారం కొత్తగూడెం సభలో ఆయన తెలిపారు.

ఉత్సవ ప్రారంభం కావడానికి ముందు "వందేమాతరం" ప్రార్థన పాడుతున్నప్పుడు ఉద్యోగి శ్రీ జె. వి. నరసింగరావు మాట్లాడుతూ, వేదికమీద కూర్చున్నవారు మాత్రమే జాతీయగీతం పాడేటప్పుడు నిలబడలేదని కోరారు.

ప్రేక్షకులు లేచి నిలబడడం నిర్వాహకులు కష్టమనుకుంటే జాతీయ గీతం బదులు సురభి ప్రార్థన గీతం ఎందుకు పాడకూడదు అని అడిగారు వర్గీయులొచ్చారు.

ఐదవ ఉక్కు కర్మాగారానికై తిరిగి విజ్ఞప్తి

ముఖ్యమంత్రి ప్రధానికి చేయగలరని వార్త

హైదరాబాద్, నవంబర్ 29 — చతుర్థ సంవత్సర ప్రణాళిక ముసాయిదాపై చర్చలకు 30 వ తేదీన ఢిల్లీ వెడుతున్న ముఖ్యమంత్రి గత మూడు జరిగిన అల్లర్ల తర్వాత రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి ఏర్పడిన విషయం ప్రధానికి వివరించి, ఐదవ ఉక్కు కర్మాగారం గురించి త్వరలో ప్రకటించవలసిందిగా తిరిగి విజ్ఞప్తి చేస్తారని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి తిరుపతి శ్రీశైలక్షేత్రానికి వెళ్ళారు. నేడు మద్రాసు మీదుగా తిరుపతికి వెళ్ళి తర్వాత ఢిల్లీ వెళతారని తెలుస్తున్నది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి మొన్న కొత్తగూడెం పర్యటన సందర్భంలో ఆరవయిదవ పరిశ్రమగా భద్రావతి లోహ కర్మాగారాన్ని ఏర్పాటుచేస్తామని తీర్మానించారు.

ఇద్దరు ఆంధ్రులకు హిందీ సాహిత్యంలో అవార్డులు

న్యూఢిల్లీ, నవంబరు 29 — హిందీ భాషకు అసమాన సేవలు చేసిన నలుగురు హిందీ రచయితలకు ప్రధాని ఇందిరాగాంధీ ఒక్కొక్కరికి 1500 రూపాయల వంతున బహుమతులు అందజేశారు. ఈ రచయితలు ఇందరూ హిందీయేతర ప్రాంతాలకు చెందినవారే.

వీరిలో ఇద్దరు ఆంధ్రులుకూడా వున్నారు. "తిందగీకే రాస్తా" అనే నవల వ్రాసినందుకు శ్రీ బాలశౌరిరెడ్డి (అనంతపురం)కి "సంగీత్" రచయిత శ్రీ రవిశంకర్ పరిపూర్ణ (కృష్ణా) కి చెరి 1500 రూపాయలు లభించాయి.

ప్రభుత్వ ద్రయివర్గ సంఘం కృష్ణాజిల్లా శాఖ కార్యవర్గం

విజయవాడ, నవంబరు 29 — ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్రయివర్గ సంఘం కృష్ణాజిల్లా శాఖ ప్రదమ వార్షికోత్సవం 29వ తేదీన స్థానిక ఎన్. టి. ఆర్. భవనంలో జరిగింది. రాష్ట్ర, కేంద్ర సంఘం ప్రెసిడెంటు శ్రీ కె. రమణ్ కె. డి. ఎగురువేశారు.

మారిన సంవత్సరాలకు జిల్లా సంఘానికి కార్యకర్తలుగా ఈ కింద వారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ సయ్యద్ ఇబ్రహీం, ఉపాధ్యక్షులు: శ్రీ వెంకటేశ్వరరావు, కార్యదర్శి: శ్రీ పి. అనినారాయణ, సహాయ కార్యదర్శి: శ్రీ ఎమ్. సుబ్బారావు, అర్గనైజర్: శ్రీ టి. వరవయ్య, కోశాధికారి: శ్రీ ఎన్. వి. వి. అంజనేయులు.

విజయవాడ అమరావతి శాఖ కార్యవర్గం: అధ్యక్షులు: శ్రీ భారత సత్యనారాయణ, ఉపాధ్యక్షులు: శ్రీ వగడాల వీరయ్య, కార్యదర్శి: శ్రీ వి. వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి: శ్రీ సి.హెచ్. రామమూర్తి, అర్గనైజర్: శ్రీ కె. వెంకటేశ్వరరావు, కోశాధికారి: శ్రీ ఎల్. అప్పలరాజు.

గోదావరి విషేదంపై కేంద్ర ప్రభుత్వం శాసనం

చేయాలని మ్యాడేపల్లి సభలో జనసంఘ ప్రతినిధుల విజ్ఞప్తి

మ్యాడేపల్లి, నవంబరు 29 — నర్సాపురం జిల్లాలోని మ్యాడేపల్లి ఆంధ్రప్రదేశ్ జనసంఘం రాజకీయ తరగతులు 29 వ తేదీన ప్రారంభమయినాయి. శ్రీ జూపూడి యజ్ఞనారాయణ జెండా ప్రతిష్ఠాపన చేశారు. రాష్ట్ర సమీపాలనా నుంచి అందిన సందేశ ప్రతినిధుల వరకు ఈ తరగతులు హాజరవుతున్నారు.

జిల్లా జనసంఘ ప్రెసిడెంటు శ్రీ జి. వెంకటరెడ్డి ప్రసంగించి స్వాగతం చెప్పారు. ఢిల్లీలో ఏకత్ర తెలియ జరిగిన కార్యాలలో అమాయకుల పరిణామానికి ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ తీర్మానించారు. సంకటంలోనివారి ఆత్మశాంతికై ప్రతినిధులు కొంత సేపు మౌనంగా నిలుచున్నారు.

ప్రజల కోర్కెపై గోదావరి వరదలకు తీసుకొనవలసిన చర్యలు తీసుకొనాలని శ్రీ కొమరగిరి కృష్ణమోహన్ మరొక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పూర్తి శంకరాచారి, ప్రభుత్వ బ్రహ్మచారి లాంటి వారిని అరెస్టు చేయడంలో ప్రభుత్వం బలహీనత మాత్రమేకాక పార్టీ దృక్పథం కూడా వున్నదని తీర్మానంలో పేర్కొన్నారు.

జెనరల్ కంతకి ఓడిపోయిన చట్టాన్ని రూపొందించి గోదావరి విషేదంపై పోరాటాన్ని హెచ్చరించారు. ఈ తీర్మానాన్ని శ్రీ జూపూడి యజ్ఞనారాయణ బలపరచగా ఏకగ్రీవంగా వెంటనే ఆమోదించింది.

ప్రాంతీయ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఎల్. ఎన్. వెంకట్రామయ్య తరగతులను ప్రారంభించారు.

కొమరగిరి, కిమ్యూనిజం, కాపిటలిజం గురించి, అవి ప్రజలను ఎలా రూపొందించడంతో వీరిలో ఏ విధంగా ప్రజలకు సేవ చేయగలరో వివరించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు

విదర గయారీకు చెందిన 70 మెకానిక్స్ "పుష్పక పుష్పక" స్థితిలో అమ్మకానికి ఉన్నవి. 54 మెకానిక్స్ హైదరాబాద్ వర్క్సు, 16 మెకానిక్స్ విజయవాడ వర్క్సు అమ్మకానికి ఉన్నవి. టెండరు షెడ్యూల్స్‌ను రు 5/- లు చెల్లించి, అసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసర్ (రిస్టోర్స్), ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ముషీరాబాద్, హైదరాబాద్-20 నుంచి పొందవచ్చు. టెండరు ఫారాలు ది 29.11.66 నుంచి ది 30.12.66 తేదీ వరకు అమ్మకానికుంటాయి. పూర్తిచేసిన టెండర్లను క్రమంగా సీలువేసి ది 30.12.66 తేదీ సాయంత్రం 2.30

భారతీయ భాషల పరిశోధనకు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్

— చతుర్థ ప్రణాళికలో స్థాపనకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 29 —

అఖిలభారత స్థాయిలో వివిధ భాషలమగురించి పరిశోధనజరపడానికి, దేశంలోని అన్ని భాషల అధ్యయనానికి వీలుగా ఆధునిక భారతీయ భాషలతో పాటు హిందీని కూడా బోధించే ఒక కేంద్ర సంస్థను నాలుగవ ప్రణాళికలో స్థాపించడం జరుగుతుంది.

ఈ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ స్థాపనను ప్రయోగాత్మకంగా రు. 50 లక్షలతో కేటాయించారు.

ఇటీవల ఇక్కడ జరిగిన భారతీయ భాషా సమితి మొదటి సమావేశంలో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నిర్ణయించిన ఈ పథకాన్ని ఆమోదించడం జరిగింది.

ఆధునిక భారతీయ భాషలకు తగిన ప్రచారంచేసి, వాటిని అభివృద్ధిచేయడానికి సంబంధించిన విషయాలలో కేంద్ర ప్రభుత్వానికి భారతీయ భాషాసమితి సలహా నిస్తుంది.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్‌తో పాటుగా, వివిధ రాష్ట్రాలలో భారతీయ భాషలను బోధించే సంస్థలను కూడా స్థాపించడం జరిగింది. ఇందు నిమిత్తం రు. 250 లక్షలను కేటాయించడం జరిగింది.

ఈ సంస్థలు యూనివర్శిటీలలోగాని లేదా రాష్ట్ర ప్రభుత్వాల భాషా విభాగాలలో గాని స్థాపించబడాలని సమితి సూచించింది. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో ఏర్పాటుచేయబడిన మేనేజింగ్ కమిటి అధ్వర్యాన ఈ సంస్థలను నిర్వహించబడాలని కూడా సమితి సూచించింది.

ఎన్నికలలో పార్టీరహిత ప్రజాస్వామికవాదులు

విజయవాడ, నవంబరు 29 — రానున్న జనరల్ ఎన్నికలలో పార్టీరహిత ప్రజాస్వామికం ప్రచారం నిమిత్తం 27 వ తేదీ సాయంత్రం కృష్ణా, గుంటూరు జిల్లాల కార్యకర్తల సమావేశమయారు. ఆత్మర్థులుగా నిలబడేవారికి ఇప్పటికే పేర్లు వచ్చినట్లు శ్రీ గోరా ప్రకటించారు.

పార్టీ రహిత ప్రజాస్వామిక ఎన్నికల కార్యాలయాన్ని విజయవాడలో నెలకొల్పడానికి నిశ్చయించారు.

ఈ కింది వారితో ఎన్నికల సమాచారకమిటీని ఏర్పరచారు: శ్రీయుతులు కొప్పురావూరి సత్యనారాయణ, గోరా, కవ్వగంటల అచ్యుతరామయ్య, గద్దె నాగభూషణం, గుంటూరు బ్రహ్మయ్య, డి. జానకుమంతరావు, త్రిపురనేని గోకుల్‌చంద్, వేదపాటి తిరుపతిరాయుడు, శ్రీమతి గోవరాజు సరస్వతి.

ఎన్నికలు 11 తేదీన తిరిగి గుంటూరులో సమావేశమవుతాయని, 18 వ తేదీన విజయవాడలో ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించవలెనని నిర్ణయించారు.

25 అసెంబ్లీ, మూడు లోకసభ స్థానాలకు పోటీ

రాష్ట్ర పి. ఎస్. పి. నిర్ణయం

విజయవాడ, నవంబర్ 29— ఆంధ్రప్రదేశ్‌లో 25 అసెంబ్లీ స్థానాలకు, మూడు లోకసభ స్థానాలకు పోటీచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం నిర్ణయించింది.

తక్కు ఫ్యాక్టరీ ఉద్యమానికి కాంగ్రెసు వెన్నుపోటు పొడిచిందని పి. ఎస్. పి. కార్యవర్గం ఆరోపించింది.

ఈ ఉద్యమాన్ని కాపాడవలసి ఆమోదించిన తీర్మానం "బలం" పైనవే ప్రారంభించినట్లు వివరించారు.

కేంద్ర ప్రభుత్వం వైఖరికి విరుద్ధంగా రాష్ట్ర మంత్రివర్గం, కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు రాజీనామాచేయాలని కోరారు.

శ్రీ వ్రత్తి శేషయ్య పట్ల సామ్యవాదులు చూపుతూ ఆయన ప్రాణాన్ని కాపాడాలని మంత్రివర్గాన్ని కోరారు.

తక్కు ఫ్యాక్టరీ ఉద్యమంలో పోలీసు కాల్పులకు గురయై మృతిచెందిన వారికి కార్యవర్గం సంతాపం వెల్లడించింది.

రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ కాకా జనార్దనరావుపై జరిపిన నిరాధారహితమైన లాఠీ దాడిపై న్యాయవిచారణ జరిపించాలని తీర్మానించారు.

నెల్లూరులో గాలివాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, నవంబరు 29— ఇక్కడ ఈనెల 27 వ తేదీ రాత్రి ఎనిమిది గంటల నుంచి గాలివాన ప్రారంభమై ఉదయం 12 గంటలవరకు రెండు అంగుళాల వర్షం కురిసింది.

నంద్యాలలో వర్షం

నంద్యాల, నవంబరు 29— బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన ఫలితంగా ఇక్కడ ఆకాశం మేఘావృతమై వున్నది. వున్నగా వర్షపు తుంపరలు కూడా పడుతున్నవి. ఈ వర్షంవలన పరిసరాలు పూర్తిగా వస్త్రం కడగగలందని రైతులు భీతిల్లుతున్నారు. గత తుపానువలన పరిపైకు కొంతవరకోయి వున్నది.

"మా పార్టీ అపజయమే అతివాదుల ధ్యేయం"

మార్క్సిస్టుల ప్రకటనపై మితవాద పార్టీ కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, నవంబర్ 29—

రానున్న జనరల్ ఎన్నికలలో సర్దుబాట్ల విషయమై తాము చేసిన ప్రతిపాదనలను అతివాద కమ్యూనిస్టు పార్టీ త్రోసిపుచ్చినదని మితవాద కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నేడు ఆరోపించారు.

ఆయన నేడిక్కడ ఒక పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ అతివాద కమ్యూనిస్టు పార్టీ విన్నవించిన ప్రకటనవల్ల ఈ విషయం రెండు పార్టీల మధ్య సంప్రతింపులకు అవకాశాలు లేకుండాపోయినవని ఆయన అన్నారు.

శ్రీ రాజశేఖరరెడ్డి పత్రికాగోష్ఠిలో ఇంకా ఇలా చెప్పారు:

"మేము పోటీచేయగోరే నియోజక వర్గాలకు ఏకపక్షంగా ప్రకటించడం ద్వారా రాష్ట్రంలోని అతివాద కమ్యూనిస్టులు పశ్చిమ బెంగాల్‌లో ఎత్తుగడలను అనుసరించడం విదితకరం.

"ఆ పార్టీ నాయకులను 23 వ తేదీన మేము కలుసుకున్నప్పుడు మా కార్యవర్గం డిసెంబర్ రెండవ తేదీన సమావేశం కాగలదని, అప్పుడు అతివాదుల ప్రతిపాదనలను పరిశీలించగలమని, అప్పటి వరకు నియోజక వర్గాల జాబితాను ప్రకటించవలదని కోరాము.

అయితే సంప్రతింపులను భగ్నం చేసి ఏకపక్షంగా వ్యవహరించడానికి వారు నిర్ణయించుకొన్నారు.

"అట్టి పద్ధతులు కాంగ్రెసుకు వ్యతిరేకంగా సమైక్య సంఘటన నిర్మాణానికి ఉద్దేశించినవి కావు. భారత కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకంగా సంఘటనకు ఉద్దేశించినవి.

"కాంగ్రెసును ఓడించడానికి ముందు కమ్యూనిస్టు పార్టీని ఓడించడం అవసరమని ప్రకటించడం ద్వారా శ్రీ నాగిరెడ్డి తమ పార్టీ లక్ష్యాన్ని గోప్యంగా వుంచుకొనలేదు. సిద్ధాంతరీత్యా కమ్యూనిస్టు పార్టీ ఓటమి అని శ్రీ నాగిరెడ్డి చెబుతున్నప్పటికి ఎన్నికలలో మా పార్టీని ఓడించడమే వారి లక్ష్యమని స్పష్టమౌతున్నది.

"భారత కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకంగా ఎవరితోనైనా ఎన్నికల పర్దుబాట్లకు అతివాద కమ్యూనిస్టుపార్టీ ప్రయత్నం చేస్తున్నట్లు శ్రీ నాగిరెడ్డి ప్రకటనవల్ల తెలుస్తున్నది.

"కాంగ్రెసును విమర్శిస్తూ అతివాదులు ప్రకటనలు చేసి నప్పటికి వారి ప్రధాన లక్ష్యం కమ్యూనిస్టు పార్టీని ఓడించడమన్నది కూడా స్పష్టమౌతున్నది. వారు విన్న ప్రకటించిన జాబితా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నది. స్వతంత్ర పార్టీ అభ్యర్థికి ఎక్కువ అవకాశాలు వున్న నియోజక వర్గాలలో తమ పార్టీ పోటీ చేయబోదని శ్రీ నాగిరెడ్డి చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ విషయంలో అదే విధమైన ప్రకటన వారు ఎందుకు చేయలేదో మేము తెలుసుకొనవచ్చా?

కమ్యూనిస్టు ఉద్యమం బలంగా వున్న కేంద్రాలలో పోటీ చేయడానికి అతివాదులు నిశ్చయించుకొన్నారు. బలాన్ని బట్టి చూస్తే ఆ నియోజకవర్గాలలో పోటీచేసే అర్హత వారికి లేదు.

"గుంటూరు జిల్లాలో తమకు 12 స్థానాలు మాకు నాల్గుస్థానాలు, కృష్ణాజిల్లాలో తమకు ఎనిమిది స్థానాలు మాకు రెండు లేదా మూడు స్థానాలు, పశ్చిమ గోదావరి, నల్గొండ జిల్లాలో చెరి ఏడు స్థానాలకు పోటీ చేయాలని వారు మా వింధారు. దీన్ని పరిశీలిస్తే ఎన్నికలలో తమకు సహకరించాలన్న వుద్దేశం వారిలో వున్నట్లు భావించగలమా? వాటన్నిటిని పరిశీలిస్తే కమ్యూనిస్టు ఓట్లను చీల్చి కాంగ్రెసు పార్టికి విజయం చేకూర్చాలన్నదే వారి లక్ష్యంగా కనపడుతున్నది. అదే విజయంగాని పక్షంలో ఏలూరు, అత్తిలి, గుంటూరు లేదా మంగళగిరివంటి స్థానాలు తమకు కావాలని వారు యెలా వాదించగలరు? ఇవి ఉదాహరణలు మాత్రమే. అతివాదులు ప్రకటించిన జాబితాలో అట్టి స్థానాలు 20 కి పైగా వున్నవి.

"తమ తప్పులను కప్పిపుచ్చు కొనే విధిమిత్తం మా పార్టీపై శ్రీ నాగిరెడ్డి నిందా ప్రచారం చేస్తున్నారు.

కాంగ్రెసును ఓడించడానికి రెండు వర్గాల సమైక్యత

"కాంగ్రెసును ఓడించడానికి అతివాద, మితవాద కమ్యూనిస్టుల సమైక్యత అవసరమన్నదే మా పార్టీ విధానం. దానికి ఇప్పటికీ కట్టుబడి వుంటాము. మా రెండు పార్టీల ప్రతినిధి వర్గాలు మూడు మాసాల క్రితం సంప్రతింపులు ప్రారంభించినప్పుడు సమస్యల కార్యక్రమాన్ని రూపొందించుకోవడమే, ఎన్నికలు ముగిసేవరకు బహిరంగ విమర్శలకు వ్యక్తి చెబుతామని ప్రతిపాదించాము. మా ప్రతిపాదనలను వారు త్రోసిపుచ్చారు.

"సీట్ల విషయమై జరిగిన చర్చలలో సాధ్యమైనంత ఎక్కువ స్థానాలను వారికి ఇవ్వడానికి యత్నించాము. కొన్నింటి విషయంలో చాలా ఉదారంగా వ్యవహరించాము.

"కాంగ్రెసులో ప్రస్తుతం వున్న విభేదాలను ప్రతిపక్షాల సమైక్యంగా ఉపయోగించుకొనాలి, అలా చేయడానికి మాదుగా అతివాద కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల విషయంలో కూడా సిద్ధాంత పోరాటం అన్న పేరుతో మమ్మల్ని వ్యతిరేకిస్తున్నారు.

"అందువల్ల నిర్విఘ్నకర ఎత్తుగడలను విడనాడి కమ్యూనిస్టు, ప్రతిపక్షాల పట్ల సహజమైన కోర్కెలను మేము మరొకసారి అతివాదులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

"కాంగ్రెసును ఓడించడానికి ప్రతిపక్షాల మధ్య సమైక్యత అవసరమన్న ప్రాతిపదికపై రెండు పార్టీల మధ్య ఎన్నికల ఒప్పందానికి ఓర్మితో, దృఢసంకల్పంతో మా కృషిని కొనసాగించగలము."

అతివాద కమ్యూనిస్టులకు 40 స్థానాలలో మాత్రమే పోటీ చేయడానికి తగిన బలంవున్నప్పటికి 70 స్థానాలు కావాలని వారు కోరుతున్నారని శ్రీ రాజశేఖరరెడ్డి చెప్పారు.

అతివాద మితవాద కమ్యూనిస్టు పార్టీలు కలసి పోటీచేసిన పక్షంలో 84 మంచి పంచి అసెంబ్లీ స్థానాలవరకు గెలుచుకొనగలరని, మరి 20, 30 స్థానాలలో గెలుచుకొనడానికి అవకాశాలు వుండగలవని తాము విశ్వసిస్తున్నట్లు శ్రీ రాజశేఖరరెడ్డి చెప్పారు.

హైదరాబాద్ మోటారు సైకిల, ట్రక్కు డీ

ఒకనికి గాయాలు

హైదరాబాద్, నవంబర్ 29 — ఈ ఉదయం నవిలాలయం ప్రవేశ ద్వారం ఎదుట ఒక మిలిటరీ ట్రక్కుతో మోటారు సైకిల ఢీకొన్న ఫలితంగా ఒక వ్యక్తి ముఖానికి తీవ్ర గాయాలు తగిలాయి.

వరుసగా వెడుతున్న రెండు ట్రక్కుల్లో మొదటిది అకస్మాత్తుగా ఆగడంతో వెనక వున్న ట్రక్కు డ్రైవర్ తన బండిని అదిమరికొంత వెనుకకు వరుపుతుండగా వెనక నుంచివచ్చే మోటారు సైకిలుకు ఢీకొన్నది.

మోటారు సైకిలు ట్రక్కుకిందదూరి ఇరుక్కొనిపోయింది. మోటార్ సైకిలుపై వున్న వ్యక్తికి గాయాలు తగిలాయి. అతనిని ఆసుపత్రికి పంపించారు.

దాదాపు అయిదువందల తూర్పు పాకిస్తాన్, బర్మా శరణార్థుల కుటుంబాలకు ఉత్తర ప్రదేశ్‌లోని రుద్రపూర్, హస్తినాపూర్ శరణార్థి శిబిరాలలో పునరావాస సౌకర్యాలను కల్పించనట్లు ఒక్క వార్త.

రాజీలక్ష్మీబాయ్‌రాజ్‌వాడే తమకు చెందిన అపురూపమైన కళాఖండాలను, శిల్పాలను ఢిల్లీ మ్యూజియంకు బహూకరించారు. కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ భక్త దర్శన్ వాటిలో ఒకటైన దీప వృక్షాన్ని పరిశీలిస్తున్నారు

పొన్నూరువద్ద రెండు లారీలు ఢీ

ఒక లారీ యజమాని మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

పొన్నూరు, నవంబరు 29—పొన్నూరు మునిసిపాలిటీ పరిధిలో గుంటూరు-పొన్నూరు ప్రధానరోడ్డుపై ఒక లారీ మరొక లారీతో ఢీకొని, చింతచెట్టుకు కొట్టుకొని తలక్రిందులైన సంఘటనలో 25 వ తేదీ సాయంత్రం నలుగురు వ్యక్తులకు తీవ్రంగా గాయాలు తగిలాయి.

స్థానిక హాస్పిటల్‌లో ముగ్గురిని చేర్చారు. నడిపోయిన లారీ యజమాని కొండవల్లికి చెందిన నాలుగవ వ్యక్తి గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో మరణించినట్లు పోలీసువర్గాల వారు తెలిపినది.

తలక్రిందులైన లారీ క్రయివడు వరారీ అయ్యారు.

ఎల్. సి. పి.పై మెట్రో క్లబ్ గెలుపు

విజయవాడ క్రికెట్ ఫలితాలు

విజయవాడ, నవంబర్ 29 — స్థానిక గాంధి మెమోరియల్ హైస్కూలు గ్రౌండులో మొన్న మెట్రో క్రికెట్ క్లబ్, రియో క్రికెట్ క్లబ్ జట్టుల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో మెట్రో క్రికెట్ క్లబ్ 18 పరుగులతో గెలుపొందింది.

స్కోరు వివరం: మెట్రో క్రికెట్ క్లబ్ 17 (సత్యనారాయణ 14, వెంకటేశ్వరరావు 13. ఉస్మాన్ 3-15, శశి 3-12)

రియో క్రికెట్ క్లబ్ 59 (సూర్యప్రకాశరావు 5-16, వెంకటేశ్వరరావు 5-17)

వెయిట్ లిఫ్టింగ్. 'ఆంధ్రశ్రీ' పోటీలు

విజయవాడ, నవంబరు 29 — ఇరవయ్యవ ఆంధ్ర వెయిట్‌లిఫ్టింగ్, "ఆంధ్రశ్రీ" శరీర సౌష్ఠవం పోటీలు వచ్చే నెల 18 వ తేదీన విశాఖపట్నంలో జరుగుతాయి. పోగడ విజయనగరంలో జరుపవలిసియుండిన పోటీలనే ఇప్పుడు విశాఖపట్నానికి మార్చారు. పోటీలలో గెలుపొందిన వారిని ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధులుగా జాతీయ పోటీలకు పంపుతారు.

పోటీలలో పాల్గొన దలచినవారు తమ దరఖాస్తులను "శ్రీ ఆర్. సూర్యనారాయణ, డి. 4, పిఠాపురం క్వార్టర్స్ వాల్తేరు"కు వచ్చేనెల 17 వ తేదీలోగా చేరేటట్టుగా పంపవలెనని సహకార్యదర్శి శ్రీ యు. శ్రీనన్నారాయణరావు నేడు తెలియచేశారు.

మహిళలకు జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్

న్యూఢిల్లీ, నవంబరు 29 — 20వ నేషనల్ ఉమెన్స్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు డిసెంబరు 30వ తేదీ నుంచి గ్వాలియర్‌లో జరుగుతాయని మొన్న ఇక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

ఈ ఛాంపియన్‌షిప్‌లో 19 జట్లు పాల్గొంటున్నాయి. మైసూరు, బొంబాయి, మద్రాసు జట్లు రెండవ రౌండులో పాల్గొంటాయి.

మొదటి రౌండులో ఈ కింది జట్లు మధ్య పోటీ జరుగుతుంది:

గుజరాత్ - ఢిల్లీ, రైల్వేలు - హైదరాబాద్, రాజస్థాన్ - పెప్సూ, మధ్యభారత్ - భోపాల్, ఉత్తరప్రదేశ్ - హిమాచల్‌ప్రదేశ్, కేరళ - బెంగాల్, మహారాష్ట్ర - వంజారు, నాగపూరు - మహారాష్ట్ర.

క్రీడాభిరామం

శ్రీ కృష్ణా గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ ట్రోఫీ:

మహమ్మదన్ స్పోర్టింగ్ జట్టు కైవసం

పాట్నా, నవంబరు 29 — ఇక్కడ నిన్న మహమ్మదన్ స్పోర్టింగ్ జట్టుకు (కలకత్తా), బెంగుళూరు ఇ. ఎం. ఇ. జట్టుకు మధ్య జరిగి జరిగిన శ్రీ కృష్ణా గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ మ్యాచ్ ఫైనల్‌లో మహమ్మదన్ స్పోర్టింగ్ జట్టు గెలుపొంది శ్రీ కృష్ణా గోల్డ్‌కప్ ట్రోఫీని కైవసం చేసుకున్నది.

మొన్న ఇరుజట్టుల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ఎట్టి గోలుతో చేయకుండానే డ్రాగా ముగియడం చేత ఈ మ్యాచ్‌ని తిరిగి నిన్న నిర్వహించారు.

నిన్న జరిగిన మ్యాచ్‌లో ఒకే గోలుతో విజయం మహమ్మదన్ స్పోర్టింగ్ జట్టుకు లభించింది. ఈ ఒకే గోలును ఆట రెండవ సగంలో లెఫ్ట్ అవుట్ సమద్ స్కోరు చేశాడు.

బీహారు రాష్ట్ర ఆహార, వ్యవసాయశాఖల మంత్రి శ్రీ ముంగరిలాల్ ట్రోఫీని పంపిణీ చేస్తారు.

అరవ వాలీబాల్ మ్యాచ్‌లో కూడా ఇండియాపై రష్యా గెలుపు

కలకత్తా, నవంబర్ 29 — నిన్న ఇక్కడ జరిగిన అరవ వాలీబాల్ ఇన్నుమ్యాచ్‌లో కూడా రష్యా, ఇండియాపై 15-13, 15-11, 15-12 స్కోరుతో గెలుపొందింది.

మొన్న కటక్‌లో జరిగిన అయిదవ మ్యాచ్‌లో కూడా రష్యా గెలుపొందింది.

అలిండియా బ్రిడ్జి ఫెడరేషన్

అధ్యక్షునిగా శ్రీ రామనివాస్ రూయా తిరిగి ఎన్నిక

పూనా, నవంబర్ 29 — అలిండియా బ్రిడ్జి ఫెడరేషన్ అధ్యక్షునిగా శ్రీ రామనివాస్ రూయా వచ్చే సంవత్సరానికి తిరిగి ఎన్నికయ్యారు.

ఈ క్రింది వారు కూడా కార్యవర్గానికి ఎన్నికయ్యారు:

ఉపాధ్యక్షులు: డాక్టర్ సాంబశివరావు (తెనాలి), శ్రీ ఎల్. ఎన్. గుప్తా (ఆంధ్రప్రదేశ్), శ్రీ ఎమ్. డి. దాల్మియా (ఢిల్లీ) శ్రీ ఎస్. బందోపాధ్యాయ (కలకత్తా) శ్రీ వి. వి. బాలిగ (బెంగుళూరు), సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎం. ఎస్. కర్మాడి, కార్యదర్శి: శ్రీ ఎం. రామరత్నం, కోశాధికారి: శ్రీ ఎ. రామారావు.

సభ్యులు: శ్రీయుతులు బి. సి. జైన్ (అలహాబాద్) వి. ఎన్. దేశాయ్ (అహ్మదాబాద్), ఎస్. ఆర్. రూయా (బొంబాయి), డాక్టర్ సుందరరాజన్ అయ్యర్ (ఆంధ్రప్రదేశ్).

బొంబాయి జట్టుకు ఇంటర్-యూనివర్శిటీ బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్

మద్రాసు, నవంబర్ 29 — సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ బాస్కెట్‌బాల్ (ఉమన్) ఛాంపియన్‌షిప్‌ను బొంబాయి కైవసం చేసుకున్నది.

మొన్న శనివారంనాడు జరిగిన ఫైనల్‌లో మద్రాసు జట్టుపై 47-28 పాయింట్లతో బొంబాయి గెలుపొందింది.

బ్యాడ్మింటన్ పోటీలు

బందరు, నవంబరు 29 — ఆంధ్ర రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ ఛాంపియన్ బోర్డు మెంట్సు ఇక్కడ సైర్‌వేషన్ ఆవరణలో వచ్చేనెల అరవ తేదీనుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ పేర్ని కృష్ణమూర్తి, కోశాధికారి శ్రీ ఎస్. ఆర్. వై. జగన్ ప్రసాద్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అయిదువేలమంది ప్రేక్షకులు క్రీడోత్సవాలను తిలకించడానికి గ్యాలరీ నిర్మాణం జరిగినది.

రాష్ట్రం నలుమూలలనుంచి సీనియర్ టైమ్స్ 30 టీమ్‌లు, బాలురకు 15. జూనియర్ టీమ్‌లు 12 క్రీడోత్సవాలలో పాల్గొంటాయి. విజయవాడ, మద్రాసు, మైసూరు రాష్ట్రాల నుంచి ప్రత్యేక ఆహ్వానంపై ప్రముఖ క్రీడాకారులు పాల్గొంటున్నారు.

ప్రముఖ వృద్ధ క్రీడాకారులు శ్రీ ప్రభాకరరామశాస్త్రి (రేపల్లె), శ్రీ చింతా రామారావు (పెదన)కు క్రీడోత్సవాల ముగింపు సభలో ఘనంగా సన్మానం జరుపుతారు.

రాష్ట్రసంఘం కార్యదర్శి శ్రీ [illegible] రామమోహనరావు ఉత్సవాలను జయప్రదమవుతుందని క్రీడాకారులకు విజ్ఞప్తి చేశారు.

దిగ్విజయమైన 2వ వారం

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తూంది !!

నాజ్ లిటిల్‌బిగ్ — గుంటూరు

(ఎయిర్ కండిషన్డ్)



నేడే చూడండి ! నెల్లూరు న్యూటాకీలో "సహేలి"

SUVARNA

Printed and Published by K. L. N. Prasad
at Andhra Printers Ltd., Vijayawada-2.
Editor: Narla Venkateswara Rao.